విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :126 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 24 సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



## 'ఓట్ల చోరీ' ఆరోపణల్లో వాస్తవం లేదు

- ఈసీలో విభేదాలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన బీజేపీ
- ఓట్ల తొలగింపుతో బెంగాల్‌లో తామే ఎక్కువ నష్టపోయామని వెల్లడి
- కమిషనర్ల మధ్య చర్చలు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వ్యాఖ్య
- ఎన్నికల్లో గెలవలేకే సంస్థలపై కాంగ్రెస్ దాడి చేస్తోందని ఆరోపణ



## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే మన లక్ష్యం

- టూరిజం సమ్మిట్ లో 'చరైవేతి.. చరైవేతి' శ్లోకాన్ని ఉటంకించిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్
- పర్యాటక అనుకూల విధానాలను వివరించిన కేంద్ర మంత్రి
- పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతున్నాయని వెల్లడి

# హెల్త్ కేర్ హబ్‌గా అమరావతి



- ప్రపంచశ్రేణి సంస్థగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్
- ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు భూమిపూజ చేసిన సీఎం చంద్రబాబు
- "ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ రావడం అమరావతికి గర్వకారణం
- అమరావతిలో నిర్మించే ఈ ఇనిస్టిట్యూట్ ప్రపంచశ్రేణి సంస్థగా ఎదగాలి
- కంటి చికిత్సలే కాకుండా పరిశోధన, శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.
- నో పోల్, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ సిటీగా అమరావతి.

అమరావతి

దేశవ్యాప్తంగా అమరావతి గురించి మాట్లాడుకుంటున్నారని, కానీ రాష్ట్రంలోనే దాని ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెం వద్ద ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణానికి సీఎం భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. అమరావతిలో 12 ఎకరాల్లో నిర్మించే ఎల్వీ ప్రసాద్

వివరాలు 2లో..



# ఎడతెరిపి లేని భారీ వర్షం

- తీవ్ర వాయుగుండం ప్రభావం
- గోదావరి జిల్లాల్లో దంచికొడుతున్న వానలు
- బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- ఎడతెరిపి లేని వానలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి
- లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి

అమరావతి

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉమ్మడి గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేని వానలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాజమహేంద్రవరం నగరంలో 55 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షం కారణంగా నగరంలోని

వివరాలు 2లో..

## 'సర్'పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే

- ఎస్ఐఆర్ నిర్ణయాలపై ఇద్దరు ఈసీ సభ్యులు 14 సార్లు అభ్యంతరాలు తెలిపారన్న మీడియా కథనం
- ఈసీ తీరుపై కాంగ్రెస్, సీపీఎం విమర్శలు
- రాజకీయ పార్టీల విమర్శలపై క్లారిటీ ఇచ్చిన ఈసీ




# కూటమి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు



- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్
- శాప్ కార్యాలయం వద్ద దాడి చేసి, బాధితులపైనే కేసులు పెట్టారని ఆరోపణ
- నకిలీ సర్టిఫికెట్లు, జీవోలతో నియామకాలు జరిపి తర్వాత రద్దు చేశారని వెల్లడి
- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసిన జగన్

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ

- తెలంగాణకు సునీల్ భన్సల్
- ఏపీకి అరవింద్ భదౌరియా
- రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించిన బీజేపీ
- హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు ఇన్‌ఛార్జిగా స్మృతి ఇరానీ
- 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో-ఇన్‌ఛార్జిలను నియమిస్తూ ఆదేశాలు






## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే!

- ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు
- ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య
- ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య
- ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్

# రాష్ట్రంలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లు



- రాష్ట్రంలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా 4 కొత్త పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటు
- మంత్రివర్గ సమావేశంలో 60కి పైగా అంశాలపై కీలక నిర్ణయాలు
- చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం
- ఐటీ, క్వాంటమ్ టెక్నాలజీ రంగాలకు పెట్టుబడుల ఆకర్షణపై కేబినెట్ దృష్టి
- క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ కింద ఏడు సంస్థలకు భూమి, కార్యాలయ స్థలం, విద్యుత్, నీరు, ప్రోత్సాహకాలు కల్పించేందుకు నిర్ణయం

అమరావతి

రాష్ట్రంలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా 4 కొత్త కమిషనరేట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. రాజధానిలో మౌలిక వసతులకు మరో 2 వేల కోట్లకుపైగా కేటాయించింది. భారీ పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటు, విద్యుత్ మౌలిక వసతులకు సంబంధించిన కీలక ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పలు రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం చేసింది. ఆంధ్రప్రదేశ్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. దాదాపు 4గంటల పాటు సమావేశమైన మంత్రివర్గం 60కిపైగా అంశాలపై నిర్ణయాలు తీసుకుంది. కొత్తగా రాజమహేంద్రవరం,

వివరాలు 2లో..

## దక్షిణాఫ్రికాలో దారుణం

- దక్షిణాఫ్రికాలో దారుణమైన కాల్పుల ఘటన
- ఇంట్లో పార్టీ చేసుకుంటుండగా జరిపిన దాడిలో 11 మంది మృతి
- మృతుల్లో గర్భిణీ మహిళ కూడా ఉన్నట్టు వెల్లడి
- నిందితుల కోసం 72 గంటల ఆపరేషన్ ప్రారంభించిన పోలీసులు
- మృతుల్లో కొందరికి నేర చరిత్ర ఉన్నట్టు ప్రాథమిక విచారణలో గుర్తింపు



# కూటమి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు

డీఎస్సీ అక్రమాలపై విజయవాడలోని క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కార్యాలయం వద్ద తమ పార్టీ నేతలు నిరసన ప్రదర్శన చేపట్టారని, ఈ సందర్భంగా తమ నేతలపై దాడి జరిగిందని వైసీపీ అధినేత జగన్ నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. డీఎస్సీ స్కామ్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని జగన్ డిమాండ్ చేశారు. గవర్నర్‌తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, డీఎస్సీ కుంభకోణం ఎలా జరిగిందో ఆధారాలతో సహా గవర్నర్ కు వివరించినట్లు తెలిపారు. శాప్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు అనుమతి తీసుకున్నప్పటికీ, అదే సమయంలో, అదే ప్రదేశంలో టీడీపీ గూండాలు ధర్నా నిర్వహించారని ఆరోపించారు. గతంలో 'సాక్షి' కార్యాలయాలపై దాడి చేసిన వారే ఈ దాడిలో పాల్గొని, నిరుద్యోగ యువత, వైసీపీ కార్యకర్తలపై దౌర్జన్యానికి పాల్పడ్డారని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బాధితులపైనే ప్రభుత్వం తీవ్రమైన సెక్షన్లతో కేసులు నమోదు చేయడం దారుణమని ఆయన విమర్శించారు. ఈ రెండు ఘటనలతో పాటు డీఎస్సీ పరీక్షల నిర్వహణ నుంచి అభ్యర్థుల నియామకాల వరకు జరిగిన అక్రమాల తీరును గవర్నర్



దృష్టికి తీసుకెళ్లినట్లు జగన్ వివరించారు. ఎస్‌సీఈఆర్‌టీకి నేతృత్వం వహిస్తున్న ఒకే వ్యక్తికి ప్రశ్నపత్రం రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఈ పరీక్షల్లో ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంక్ వచ్చినా ఉద్యోగం ఇవ్వలేదని, ఇది ప్రశ్నపత్రం లీక్ అయిందనడానికి నిదర్శనమని వైసీపీ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. తమకు కావాల్సిన వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రత్యేక జీవోలు జారీ చేసి, నియామకాలు పూర్తయ్యాక వాటిని రద్దు చేశారని, ఇది అక్రమాలకు బలమైన ఆధారమని జగన్ అన్నారు. కొందరు అభ్యర్థులు కనీసం టెట్ పరీక్ష కూడా రాయకుండానే ఉద్యోగాలు పొందారని, ఈ విధంగా 372 మందిని నిబంధనలకు విరుద్ధంగా నియమించారని ఆరోపించారు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోని సాఫ్ట్‌బాల్, జూడో సంఘాలు జారీ చేసిన నకిలీ క్రీడా ధ్రువపత్రాలతో కొందరు ఉద్యోగాలు సంపాదించారని, ఈ విషయంలో శాప్, సంబంధిత సంఘాల మధ్య పరస్పర విరుద్ధ ప్రకటనలు వస్తున్నాయని తెలిపారు. ఉద్యోగాల అమ్మకాలకు సంబంధించిన ఆడియో, వీడియో ఆధారాలు సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని జగన్ విమర్శించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అన్ని ఆధారాలు ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నందున, మంత్రి లోకేశ్ రాజీనామా చేసి, సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటివని జగన్ గుర్తుచేశారు. ఈ అక్రమాలపై న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# అంబటి అడ్డంగా బుక్కైనట్టేనా

**గుంటూరు :** లిక్కర్ స్కామ్‌లో ఈడీ నోటీసులు ఇస్తే 90 ఎంఎల్ డైలాగులు చెప్పిన అంబటి రాంబాబుకు అసలు నిజం తెలుసు. లిక్కర్ స్కామ్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేయడంతో ఆయన గారికి అసలు భయం పట్టుకుంది. తొలుత ఈడీ నోటీసులే రాలేదని, తనకేమీ తెలియనట్లు అమాయకపు నటన ప్రదర్శించిన అంబటి.. తీరా విషయం ముదిరి పాకాన పడటంతో నాకేం భయం లేదు.. ఆరోగ్యం కుదుటపడ్డాక విచారణకు వెళ్తా అంటూ కొత్త కవరింగ్ కథనాలు మొదలుపెట్టారు. ఎందుకంటే ఆయన దందాపై పూర్తి సాక్ష్యాలు ఈడీ వద్ద ఉన్నాయి. అంబటి రాంబాబు ఎంత నాటకమాడినా మద్యం కుంభకోణంలో ఆయన పాత్రను దర్యాప్తు సంస్థలు పక్కా ఆధారాలతో పట్టుకున్నాయనేది బహిరంగ రహస్యంగా మారింది. అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీ ఎత్తున సాగిన మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఈడీ ఈ నోటీసులు జారీ చేసింది. మద్యం విధానంలో జరిగిన అవకతవకలు, నిధుల మళ్లింపు, మనీలాండరింగ్ కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. తమ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా ఆయనను ఆదేశించింది. ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా, విక్రయాల ప్రక్రియలో అంబటి రాంబాబు పాత్రపై ఈడీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. మద్యం అక్రమ రవాణాకు సంబంధించిన సబ్ కాంట్రాక్టులను నిబంధనలకు విరుద్ధంగా అంబటి బినామీ సంస్థలకు కట్టబెట్టారనే అభియోగాలు దర్యాప్తులో తెరపైకి వచ్చాయి. మద్యం సిండికేట్ల నుంచి ముడుపులు ఎలా మళ్లాయి, వాటి వెనుక ఉన్న బినామీ నెట్‌వర్క్, డొల్ల కంపెనీల ఆర్థిక లావాదేవీలపై అధికారులు లోతైన ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే పీఎంఎల్‌ఏ చట్టం కింద అంబటికి నోటీసులు జారీ చేసి సమగ్ర వివరణ కోరింది. ఈ నోటీసుల వ్యవహారాన్ని అంబటి దాచి పెట్టే ప్రయత్నం చేశారు. రెండు వారాలుగా అనారోగ్య కారణాలతో



తాను హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నానని, ఈ క్రమంలోనే ఈడీ అధికారులు ఫోన్ చేసి ఈనెల 11నే నోటీసులు పంపినట్లు చెప్పారని ఆయన పేర్కొన్నారు. అయితే నోటీసులు చేతికి రాకపోవడం వల్లే విచారణకు రాలేకపోయానని, ఏ కేసులో నోటీసులు ఇచ్చారనేది పత్రాలు చూస్తే తప్ప స్పష్టత రాదని అధికారులకు తెలిపినట్లు సమాచారం. మరోవైపు, ఈవారంలోనే హైదరాబాద్ , విజయవాడలోని ఈడీ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీ లిక్కర్ స్కామ్‌పై ఓవైపు రాష్ట్ర సిట్ , మరోవైపు ఈడీ దర్యాప్తును ముమ్మరం చేస్తుండటంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురు కీలక వ్యక్తులు, ప్రజాప్రతినిధులు దర్యాప్తు సంస్థల విచారణను ఎదుర్కొంటున్నారు. కారుమూరి, ఆయన కుమారుడు జైలు పాలయ్యారు. అంబటి తనకేమీ సంబంధం లేదని బుకాయించే ప్రయత్నం చేసినా.. ఆధారాల్లేకుండా ఈడీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉండదు. జగన్ హయాంలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే తన బినామీలుగా ప్రచారంలో ఉన్న సుబ్బారెడ్డి, పురుషోత్తం అనే వ్యక్తులను రంగంలోకి దించిన అంబటి.. వారికి మద్యం సరఫరా, డిస్ట్రిబ్యూషన్ కాంట్రాక్టులు కట్టబెట్టారని విచారణలో తేలినట్లు సమాచారం. ఆ కాంట్రాక్టర్ల వద్ద నుంచి భారీ ఎత్తున కమిషన్లు, నిధులు దండుకున్న వైనంపై సిట్, ఈడీలకు సదరు బినామీలే స్వయంగా పూసగుచ్చినట్లు వివరాలు ఇచ్చేశారని, డబ్బులు ఎలా మార్పిడి జరిగాయో ఆధారాలతో సహా అప్పగించారని ప్రచారం జరుగుతోంది. అంబటి గారు అడ్డంగా దొరికిపోవడంతోనే ఇప్పుడు అసలైన వణుకు మొదలైంది. ఇప్పటికే నేతలు కారుమూరి నాగేశ్వరరావు లాంటి వారు జైలు బాట పట్టిన దృశ్యాలు కళ్లముందు కదులుతుండటంతో, ఎక్కడ ఈడీ అధికారులు తనను కూడా నేరుగా అదుపులోకి తీసుకుని రిమాండ్ కార్డ్ ఇస్తారోనని ఆయన భయాందోళనకు గురవుతున్నారు. సాధారణ పోలీసు కేసుల్లా కాకుండా, ఈడీ చట్టం కింద అరెస్ట్ అయితే అంత సులువుగా బెయిల్ రాదని, ఎంతటి వారికైనా కటకటాలు తప్పవని తెలిసి ఆయన నిద్రలేని రాత్రులు గడుపుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. టివి ఛానళ్లలో ఎదుటివారిపై పంచ్‌లు వేస్తూ, వెటకారాలతో కాలక్షేపం చేసిన అంబటి రాంబాబుకు.. ఇప్పుడు తన సొంత బినామీలే ఇచ్చిన వాంగ్మూలాలు పెద్ద ఉచ్చుగా మారాయి. మైకుల ముందు నాకేం భయం లేదు అని ఎంత గంభీరంగా నటించినా, లోలోపల మాత్రం ఈడీ అరెస్ట్ వారెంట్ ఎప్పుడు తలుపు తడుతుందోనని బెదిరిపోతున్నారనేది స్పష్టమవుతోంది. గతంలో నడిపిన లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే, ఈడీ విచారణ నుంచి తప్పించుకోవడానికి ఆరోగ్యం సాకుగా చూపే కవరింగ్ డ్రామాలు ఇకపై చెల్లకపోవచ్చు.

# పిఠాపురంలో పవన్ మార్క్

**కాకినాడ :** డిప్యూటీ సీఎం క్యాంపు ఆఫీసును పిఠాపురానికి మార్చాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నారు తన వద్దకు సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రజల అర్జీలను స్వీకరించడానికి, స్థానిక సమస్యలను నేరుగా పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన పార్టీ కమిటీ పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకు డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్‌నే పిఠాపురానికి తరలించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. తన పర్యటనల్లో అనేకమంది ప్రజలు వినతిపత్రాలు చేతుల్లో పట్టుకుని కిలోమీటర్ల మేర నిలబడుతుండటం తనను తీవ్రంగా ఆలోచింపజేసిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. పిఠాపురం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు , వారి వినతులను స్వీకరించేందుకు జనసేన తరఫున ఒక ప్రతినిధి కమిటీని నియమించినప్పటికీ, ఆ కమిటీ బాధ్యతాయుతంగా పనిచేయడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించడంపై అసహనం వ్యక్తం చేసిన ఆయన, ఇకపై బాధ్యతలను నేరుగా తమ ప్రభుత్వ యంత్రాంగమే చూసుకుంటుందని స్పష్టం చేశారు. స్థానిక నాయకత్వం , కమిటీ పనితీరు సరిగా లేకపోవడంతో, తానే స్వయంగా ప్రజా సమస్యలను పర్యవేక్షించాలని నిర్ణయించుకున్నట్లు పవన్ పేర్కొన్నారు. అందులో భాగంగానే డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్ సేవలను పిఠాపురానికి విస్తరించడం, ఇక్కడి నుంచే నిర్వహించేలా మార్పులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. పూర్తిస్థాయి క్యాంప్ ఆఫీస్ ఏర్పాటుకు మరో మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత స్థానిక పాలన, ప్రజా అర్జీల స్వీకరణ అంతా పిఠాపురం నుంచే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. తనను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కేవలం మాటలకే



పరిమితం కాకుండా, నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి పనులతో పాటు ప్రజల వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ నిర్ణయంతో పిఠాపురం నియోజకవర్గం త్వరలోనే రాష్ట్ర రాజకీయాలకు , పాలనకు కేంద్రబిందువుగా మారనుంది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీకి అవసరమైన మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ , ఆధునిక సదుపాయాల సమకూర్చే దిశగా దాదాపు రూ. 1,500 కోట్ల వ్యయంతో బహుళ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పిఠాపురం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పాలనాపరమైన, ఆర్థికపరమైన సంస్కరణలను వేగవంతం చేస్తున్నారు. ప్రత్యేకించి నియోజకవర్గంలో భూగర్భ జలాల పునరుద్ధరణ, గ్రామీణ పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెరువుల సుందరీకరణకు పవన్ ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ఫకృద్దీన్ పాలెంలో మైసమ్మ చెరువును రూ. 73 లక్షలతో సుందరీకరించి వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ ఎయిర్ జిమ్ వంటి వసతులతో గ్రామ ప్రజలకు ఆహ్లాదకర కేంద్రంగా తీర్చిదిద్దారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 6 కోట్లకు పైగా వ్యయంతో 14 చెరువులను ఆధునీకరించి, గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభను తీసుకువస్తున్నారు. పట్టణ పర్యావరణం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జాతీయ రహదారికి సమీపంలో ఆరు ఎకరాల విస్తీర్ణంలో రూ.1.83 కోట్ల వ్యయంతో పీఠికాపుర వనం పట్టణ అటవీ ప్రాజెక్టును ఆవిష్కరించారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ఏర్పాటు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణ, మోడల్ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణతో పాటు రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతున్నారు. పిఠాపురం పుణ్యక్షేత్రమైనందున పర్యాటకాభివృద్ధికి సైతం పెద్దపీట వేస్తున్నారు. అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు , పరిపాలనా వేగాన్ని పెంచేందుకు పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కి స్వయంప్రతిపత్తి హోదాను కల్పించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో పనిచేసే ఈ సంస్థ ద్వారా ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులు, ఆర్థిక వృద్ధి , ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా పనులు శరవేగంగా సాగుతున్నాయి. పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న ఈ చొరవలతో పిఠాపురం రూపురేఖలు వేగంగా మారుతున్నాయి.

## హెల్త్ కేర్ హబ్‌గా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

ఐ ఇన్‌స్టిట్యూట్ ఏడాదికి 3 లక్షల మందికి చికిత్స అందించేలా ప్రపంచశ్రేణి సంస్థగా మారాలని సీఎం ఆకాంక్షించారు. కంటి వైద్య సేవలకే పరిమితం కాకుండా పరిశోధన, శిక్షణతో పాటు ప్రత్యేక ఐ అండ్ బ్రెయిన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నోపోల్, బ్లూ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ, కార్బన్ న్యూట్రల్, డీప్‌టెక్ క్యాపిటల్‌గా అమరావతిని నిర్మిస్తున్నామని తెలిపారు. జన్మభూమిలో ప్రతిష్ఠాత్మక సంస్థను ఏర్పాటు చేస్తున్న జీఎన్ రావు, జాస్తి వెంకట్‌లను అభినందిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు మరోసారి అభినందనలు తెలిపారు. "ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ రావడం అమరావతికి గర్వకారణం. అమరావతిలో నిర్మించే ఈ ఇనిస్టిట్యూట్ ప్రపంచశ్రేణి సంస్థగా ఎదగాలి. కంటి చికిత్సలే కాకుండా పరిశోధన, శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఐ అండ్ బ్రెయిన్ సెంటర్ కూడా ఏర్పాటు చేయడం అభినందనీయం. నో పోల్, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ సిటీగా అమరావతి. కార్బన్ న్యూట్రల్, డీప్‌టెక్ కాపిటల్ సిటీగా అమరావతి మారుతుంది. అమరావతి హెల్త్ కేర్ హబ్‌గా మారుతుంది. క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ గేమ్ ఛేంజర్స్ అవుతాయి. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు ప్రణాళికలు రచించాం. భవిష్యత్తు అంతా ఇన్నోవేషన్స్ రంగానిదే. ప్రతి ఆవిష్కరణకు అమరావతే వేదిక కావాలి. సుధా, వెంకట్ జాస్తిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. నేత్ర వైద్యంలో దేశంలోనే నెంబర్‌వన్ సంస్థ, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్. నాలుగు దశాబ్దాలకు ముందే ప్రజలకు సేవ చేసేందుకు ముందుకొచ్చారు. ఇప్పటివరకు 3 కోట్ల మందికి చికిత్స చేశారు. అమరావతిలో కట్టే ఇనిస్టిట్యూట్, ప్రపంచంలోనే నెంబర్‌వన్ కావాలి. అమరావతిలో 12 ఎకరాలు ఇచ్చాం, ఇంకా కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధం. ఏటా 3 లక్షల మందికి చికిత్స చేస్తామని చెప్పారు. పరిశోధనా కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్లోబల్ స్థాయిలో క్యాంపస్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచంలో ఆరో అతిపెద్ద ఐ ఇనిస్టిట్యూట్ నెలకొల్పారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

"ప్రపంచమంతా మెచ్చే నగరంగా అమరావతి మారుతుంది. మన అమరావతిని ప్రపంచమంతా గుర్తిస్తోంది. ప్రపంచంలో ఆరు దేశాల్లోనే క్వాంటమ్ ఉంది, అమరావతికీ వస్తుంది. 21 కంపెనీలు స్టార్టప్‌లతో ముందుకొచ్చాయి. ఏఐ, డేటా సెంటర్, క్వాంటమ్, డీప్ టెక్నాలజీ వస్తున్నాయి. కర్నూలులో అన్ని రకాల డ్రోన్లను తయారు చేస్తున్నారు. సాంకేతికతను అందిపుచ్చుకునే బాధ్యత యువతరానిదే. అమరావతికి అనేక ఉన్నత విద్యాసంస్థలు వచ్చాయి, వస్తున్నాయి. అమరావతిలో రూ.60 వేల కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నాం. అమరావతికి స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం వస్తాయి. అమరావతి రైతుల త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయి."

## రాష్ట్రంలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లు

-మొదటిపేజీ తరువాయి

గుంటూరు, తిరుపతి, కర్నూలు కమిషనరేట్ల ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. రాజమహేంద్రవరం కమిషనరేట్‌లో 3 జోన్లు, అమరావతి క్యాపిటల్ రీజియన్, తెనాలి కలిపి గుంటూరు కమిషనరేట్‌లో 4 జోన్లు ఉండనున్నాయి. తిరుపతి కమిషనరేట్‌లో తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీసిటీ జోన్లు ఏర్పాటు చేయనున్నారు. కర్నూలు కమిషనరేట్‌లో 2 జోన్లతో పాటు 5 సబ్ డివిజన్లు ఉండేలా నిర్ణయించారు.

'రాజధాని అమరావతి గ్రామ పంచాయతీల్లో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ పనులకు పరిపాలనా అనుమతిని 904 కోట్ల నుంచి 1548.98 కోట్లకు కేబినెట్ పెంచింది. అదనంగా 644.98 కోట్లతో నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, స్టార్మ్ వాటర్ నెట్‌వర్క్, రోడ్లు, వీధి దీపాల పనులను విస్తరించనుంది. అసెంబ్లీ భవన స్పైర్, రూఫ్, లిఫ్టులు తదితర నిర్మాణ పనులకు 661 కోట్ల పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఒక ఎకరం కన్నా తక్కువ పొడి, జరీబు భూములు ఇచ్చిన అర్హులైన రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనలు సవరించింది. ఇప్పటికే 1304 మంది ల్యాండ్ పూలింగ్ భూయజమానులకు చెల్లించిన 5.04 కోట్ల యాన్యుటీని ర్యాటిఫై చేసింది.'

**ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు:**

ఐటీ, క్వాంటమ్ టెక్నాలజీ రంగాలకు పెట్టుబడుల ఆకర్షణపై కేబినెట్ దృష్టి సారించింది. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ కింద ఏడు సంస్థలకు భూమి, కార్యాలయ స్థలం, విద్యుత్, నీరు, ప్రోత్సాహకాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. విద్యుత్, ఇంధన రంగంలో ఆర్థికపరమైన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు హడ్కో రుణం వెయ్యి కోట్లకు, మరో 500 కోట్ల రుణానికి ప్రభుత్వం హామీ ఇచ్చింది. పర్యాటక రంగంలో పలు ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పరిపాలనాపరంగా న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 61 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా అవగాహన కార్యక్రమాల ప్రచారం కోసం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను గుర్తించి, ధ్రువీకరించి, ఎంప్యానెల్ చేసేలా ఆంధ్రప్రదేశ్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. ఆహార ప్రాసెసింగ్, టెక్స్‌టైల్స్, స్టీల్, సిమెంట్, పారిశ్రామిక పార్కులు, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణ భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలపైనా కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ భూముల కేటాయింపులు, ఎక్సైజ్ పాలసీ, వార్డు సచివాలయాల్లో పదోన్నతి మార్గాల ఏర్పాటు తదితర అంశాలకు కూడా ఆమోదం తెలిపింది.

## ఎడతెరిపి లేని భారీ వర్షం



-మొదటిపేజీ తరువాయి

రైల్వేస్టేషన్, బస్టాండ్, శ్యామలా సెంటర్, హైటెక్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో రహదారులపై భారీగా వరద నీరు నిలిచిపోయింది. రోడ్లన్నీ చెరువులను తలపిస్తుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నీటిలో ప్రయాణించలేక తీవ్ర అవస్థలు పడ్డారు. జిల్లాలోని గోపాలపురం మండలంలో అత్యధికంగా 89 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డైంది. దేవరపల్లి మండలంలో 75.2, నల్లజర్లలో 69, అనపర్తిలో 65.6 మిల్లీమీటర్ల వాన కురిసింది. సీతానగరం, కడియం, చాగల్లు మండలాల్లో 55 మి.మీకి పైగా వర్షం పడింది. రాయ వరం, రాజమహేంద్రవరం రూరల్, రంగంపేటలో 50 మి.మీ పైగా వర్షపాతం నమోదైం ది. నిడదవోలు, కపిలేశ్వరపురం, పెరవలి, మండపేట, ఉండ్రాజవరం, రాజానగరం, కోరుకొండ మండలాల్లో 36 మి.మీ వర్షం కురిసింది. తాళ్లపూడి, గోకవరం, కొవ్వూరు, బిక్కవోలులో మోస్తరు వర్షం పడుతోంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురంతో సహా జిల్లా వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి.

**పర్యాటకులకు నో ఎంట్రీ**

పోలవరం జిల్లాలోనూ పలు చోట్ల వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాల దృష్ట్యా పొల్లూరు సహా జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాల్లో జలపాతాలు ఉప్పొంగుతున్నాయి. పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందుస్తు చర్యలు చేపట్టారు. ఆయా జలపాతాలు, పర్యాటక ప్రాంతాలకు సందర్శకులను అనుమతించడం లేదు.

**24 గంటలూ కంట్రోల్ రూమ్**

రానున్న మూడు రోజుల పాటు రంపచోడవరం డివిజన్ పరిధిలో భారీ వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రంపచోడవరం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయంలో 24 గంటలూ అందుబాటులో ఉండేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులు కేటాయించారు. వర్షాలు, వరదలు, పిడుగులు లేదా ఇతర అత్యవసర పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 425 2531 కు ఫోన్ చేసి తెలియజేయాలని అధికారులు సూచించారు.


# వై.ఎస్ జగన్ ను కలిసిన పయిల ధ్వయం



**తాడేపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 23:** వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు, పయిల శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్ఈసి మెంబెర్ పయిల సన్యాసి రాజు బుధవారం విజయవాడ తాడేపల్లి లోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లా ల రీజినల్ కో ఆర్డినటర్ కూరసాల కన్నబాబు, మాజీ మంత్రి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినటర్ గుడివాడ అమర్నాథ్, పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ సమక్షంలో మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రేటర్ విశాఖపట్నం పరిధి లోని స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో శ్రీ వై.ఎస్. జగన్ నిర్వహించిన సమావేశానికి సంబంధించిన కార్యక్రమంలో భాగంగా పయిల శ్రీనివాసరావు వై.ఎస్ జగన్ ను కలిశారు., అలాగే ఇటీవల నూతనంగా రాష్ట్ర ఎస్ఈసి మెంబెర్ గా నియమితులైన పి.ఎస్ రాజు ని వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ పరిస్థితులు, స్థానిక రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అంశాలతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం వంటి అంశాల పై చర్చించినట్లు తెలిపారు. మాడుగుల నియోజకవర్గ పరిశీలకులుగా పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని పయిల శ్రీనివాసరావు తెలిపారు. పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదగా వార్డ్ ఐడెంటి కార్డు స్వీకరించిన రాఘవ.

**తాడేపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 23:** వైయస్ జగన్ క్యాప్ కార్యాలయంలో బుధవారం మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సమక్షంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన 111 వ వార్డ్ అధ్యక్షులు కోరుకొండ రాఘవ. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదగా 111 వ వార్డ్ ఐడెంటి కార్డు స్వీకరించడం జరిగింది. రానున్న కార్పొరేషన్ ఎలక్షన్లో గట్టిగా పోరాడాలని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.



## మెల్లోడు గడ్డ లో ఫార్మా వ్యర్థ రసాయనిక జలాల పై చర్యలు తీసుకోవాలి.



**పరవాడ, పెన్ సత్తా, సెప్టెంబర్ 23:** పరవాడ బర్నింగ్ రహదారి మధ్యలో మెల్లోడు గడ్డలోకి ఫార్మా వ్యర్థ రసానికి జలాలు విడుదల చేస్తున్న విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ రాంకీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సిఐటి యు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ, వైసిపి నేత పెద్ది శెట్టి శేఖర్, టిడిపి మాజీ సర్పంచ్ బోండా తాతారావు, కేశవ మొల్లోడుగడ్డ వ్యర్థ రసానికి జలాలను బుధవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం నిబంధనలను వుల్లంగించి గాలి నీరు నేల కాలుష్యం చేస్తుందని అన్నారు. పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో రాంకీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. దీని పై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కి రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు ఫిర్యాదులు చేయడం జరిగిందని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో సిఐటియు, సిపిఎం కేసు వేయడం జరిగిందని తెలిపారు.

# పోషణ్ మాహ్ వేడుకలు





- సామాజిక భాగస్వామ్యం, జవాబుదారీతనం
- ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి

**అచ్యుతాపురం, (పెన్ సత్తా)** అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలతో పాటు చిన్నారుల సమగ్ర ఎదుగుదలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడంలో సమాజం కీలక పాత్ర పోషించాలని ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి పేర్కొన్నారు. అచ్యుతాపురం మండలం దిబ్బపాలెంలో బుధవారం నిర్వహించిన పోషణ్ మాహ్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అక్టోబరు 8 వరకు నిర్వహించే పోషణ్ మాహ్ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని విస్తృతం చేయాలని సూచించారు. పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు ఆటలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా వారి శారీరక, మానసిక, సామాజిక వికాసానికి తోడ్పడాలన్నారు. గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి రక్తహీనత నివారణకు అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీల బలోపేతానికి తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది కలిసి పనిచేయాలని సూచించారు. ఆరోగ్యం, విద్య, పోషణ శాఖల సమన్వయంతో కార్యక్రమాలను సమర్ధంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీఓ ఇంద్రాదేవి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సుహాసిని, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.




## ధర్మవరం మారుతి నగర్‌లో ఘనంగా అభయ ఆంజనేయస్వామి 41వ రోజు మండల పూజ

- అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక హోమం,పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు
- మండల పూజలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు..స్వామివారి దర్శనం
- భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం.. తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులు
- ప్రజలందరిపై అభయ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలి: ఆలయ సేవకుడు శునకానంద



**ధర్మవరం,సెప్టెంబర్ 23 (పెన్ సత్తా)** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని మారుతి నగర్ 37వ వార్డులో వెలసిన అభయ ఆంజనేయస్వామి ఆలయంలో 41వ రోజు మండల పూజ కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 37 వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ ఓం ప్రకాష్ హాజరై పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గత నెల ఆగస్టు 14వ తేదీన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించిన నేపథ్యంలో మండల పూజలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో తొలుత హోమాన్ని నిర్వహించి,ఆలయ కమిటీ సభ్యులు అభయ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ సేవకుడు శునకానంద రాజ్ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ, మండల పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించామని తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అభయ ఆంజనేయ స్వామి కమిటీ సభ్యులు అంగజాల ఓబులపతి,కాటా రమణ,ఆకుల శీనప్ప,అమర్,కాటా మారుతి,పాగొండ శీన,రెడ్డప్ప,సురేష్, భాస్కర్,మారుతి, సుధాకర్,అధిక సంఖ్యలో మహిళలు,భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా కార్యదర్శిగా రాంప్రసాద్‌కు ఘన సన్మానం





**ధర్మవరం,సెప్టెంబర్ 23 (పెన్ సత్తా)** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శిగా నూతనంగా నియమితులైన మాల్యవంతం రాంప్రసాద్‌ను ధర్మవరం పట్టణంలోని ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో బుధవారం ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేశగాళ్ల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై రాంప్రసాద్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కేశగాళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సూచించిన “పొలిటికల్ పవర్ ఈజ్ ది మాస్టర్ కీ” అనే సూత్రాన్ని మాన్యవర్ శ్రీ కాన్షీరామ్,కుమారి మాయావతి ఆచరణలో చూపిస్తూ బహుజన రాజ్యాధికార లక్ష్యంతో ఉద్యమిస్తున్నారని అన్నారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాల సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం బీఎస్పీ వేదికగా పనిచేస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులు ప్రజాదరణ పొందుతూ అనేక పదవులను సాధించి ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

బీఎస్పీ జిల్లా కార్యదర్శి మాల్యవంతం రాంప్రసాద్ మాట్లాడుతూ,తనను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించిన ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేశగాళ్ల వెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బందేల గౌతమ్ మార్గదర్శకత్వంలో, జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్‌కుమార్ నేతృత్వంలో పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.ధర్మవరం నియోజకవర్గంతో పాటు శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పార్టీ సిద్ధాంతాలైన సామాజిక న్యాయం, సమత్వం, బహుజనుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ బీఎస్పీని మరింత బలోపేతం చేస్తానన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజలతో కలిసి నిబద్ధతతో పోరాటం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ముఖ్య సలహాదారు నిడిగల్లు ధను,బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్‌కుమార్,పార్టీ నాయకులు నారాయణస్వామి, హరి,ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లికార్జున,కళ్యాణ్, ప్రదీప్, అరుణ్‌కుమార్,గణేష్ తదితరులు పాల్గొని రాంప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

# హామీలు అమలు చేయకుంటే విలువేమున్నది?



ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అంటూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మూడుసార్లు ప్రభుత్వ ఉద్యోగులకు హామీలు ఇచ్చారు. కానీ వాటిని నేటివరకూ నెరవేర్చకపోయారంటే ఇక ఆ పదవికి విలువేమున్నది? కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని హామీలు, ఉద్యోగులకు హక్కుగా, న్యాయంగా రావలసిన ప్రధాన సమస్యలను పరిష్కరించాలని రెండున్నరేండ్ల నుంచి పెన్షనర్ల జేఏసీ, బాధిత పెన్షనర్ సంఘాలు, ఉద్యోగులు అనేక పర్యాయాలు ఉద్యమాలు చేపట్టారు. పెన్షనర్ల జేఏసీ ఇప్పటికే మూడు పర్యాయాలు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో మహాధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా 207 సంఘాలతో ఉన్న టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం కిందిస్థాయి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఒత్తిడి మేరకు అనివార్యంగా నిరుడు మే నెలలో, ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. ఈ నేపథ్యంలో మే 2న సీఎం నాలుగు హామీచ్చారు. మూడు నెలలైనా ఆ హామీల అమలు అతీగతీ లేకపోవడంతో పెన్షనర్ల జేఏసీ గత నెల 7న వేలాదిమందితో మహాధర్నా చేపట్టింది. కింది స్థాయి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఒత్తిడి మేరకు, విధి లేని క్రమంలో ఆగస్టు, సెప్టెంబర్‌లో మూడు దశల పోరాట కార్యక్రమాన్ని తీసుకుని చివరగా ఈనెల 10వ తేదీన ఎల్బీ స్టేడియంలో మహాధర్నా ప్రకటించారు. మహాధర్నా విజయవంతం కోసం వివిధ జిల్లాల్లో ఉద్యోగులు, పెన్షనర్లతో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి లక్షలాదిమందిని కదిలించారు.

ఉద్యమ తీవ్రతను చూసి ఇంటెలిజెన్స్ రిపోర్టు ఆధారంగా మహాధర్నా జరుగకూడదని ముఖ్యమంత్రి నిశ్చయించుకుని, ఉధృతంగా ఉన్న ఉద్యమాన్ని నీరుగార్చడానికి ఈనెల 18న చర్చలు జరుపుతామంటూ పీఆర్సీ చైర్మన్‌కు పీఆర్సీ రిపోర్టు సబ్మిట్ చేయాలని లెటర్ రాశారు. ఆ తర్వాత మహాధర్నాను వాయిదా వేయించి, ఈనెల 17, 18 తేదీల్లో జరుగాల్సిన చర్చలను 21 తేదీకి వాయిదా వేశారు. అయితే, ఈ తాజా చర్చల్లో ముఖ్యమంత్రి పాల్గొనపోవడం ఉద్యోగులను మోసగించడమే అయ్యింది. మళ్లీ ఈనెల 22న చర్చలు జరుగుతాయంటూ ప్రకటించినా అందుకు సీఎం ముందుకు రాలేదు. చర్చలు మళ్లీ ఈనెల 23న జరుగుతాయని మళ్లీ వాయిదా వేశారు. కేవలం కాలయాపన కోసమే ఈ సర్కార్ నాటకాలు ఆడుతున్నదని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగులు ఎలాంటి ఉచిత పథకాలు అడుగడం లేదు. గొంతెమ్మ కోరికలూ కోరడం లేదు. వారికి న్యాయంగా, హక్కుగా రావలసినవి మాత్రమే అమలు చేయాలని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైన పీఆర్సీ ఆచరణకు నోచుకోవడం లేదు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామన్నారు. 2026 జూలై వరకు 6 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంతవరకు ఇన్ని డీఏలు పెండింగ్‌లో లేవు.

రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ దవాఖానల్లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అమలు చేస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదు. అయినా ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్ల నుంచి 1.5 శాతం నాలుగు నెలలుగా కాంట్రిబ్యూషన్ వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం సరిగా అందించడం లేదు. అంటే ఉద్యోగుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ, చిత్తశుద్ధి లేవని అనుకోవాల్సి వస్తున్నది. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం, ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఆవేదనతో ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దుపరచి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరుస్తామన్న హామీ ఏమైంది? కొన్ని రాష్ట్రాల్లో ఈ విధానం ఎంతోకాలం నుంచి అమలవుతున్నది. కానీ మన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదు? 2024 మార్చి నుంచి ఇప్పటివరకు రిటైరైన ఉద్యోగులకు పూర్తిస్థాయిలో బకాయిలు చెల్లించలేదు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటినీ చెల్లించలేదు. ఈ నేపథ్యంలో వీటన్నింటి అమలుకు ప్రతినెలా రూ. 2 వేల కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ఉద్యోగ జేఏసీ నాయకులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, స్వార్థరహితంగా, నిస్వార్థంగా, సమర్థవంతమైన ఉద్యోగ సంఘ నాయకులుగా ఉద్యోగుల శ్రేయస్సు, సంక్షేమం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడుతారని, రాష్ట్రంలోని దాదాపు 13 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వంతో చర్చలు విఫలమైనట్టయితే, తక్షణమే ఉద్యోగ జేఏసీ నాయకులు సమ్మె నోటీసు ఇచ్చి, ఉద్యోగులు పెన్‌డౌన్, ఉపాధ్యాయులు పాఠశాలలకు సామూహిక సెలవులు పెట్టి ఉద్యమ కార్యాచరణ ప్రకటించాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమ్మెలో ఏ విధంగానైతే పాల్గొన్నామో, ఆ విధంగానే హక్కుల సాధన కోసం ఉద్యమించేలా కృషి చేయాలి.

# చమురు రంగంలో తెలుగు సంస్థలు



దేశ సరిహద్దులకు ఆవల ప్రపంచవ్యాప్తంగా భారత వాణిజ్య విజయం అంటే సహజంగా ఐటీ రంగ దిగ్గజ సంస్థలే గుర్తుకు వస్తాయి. ఈ సంస్థలు సకాలంలో మెరుగైన సేవలు అందించి లాభాలు ఆర్జిస్తున్నాయి; భారత యువజనులకు పెద్ద సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్నాయి; మరీ ముఖ్యంగా భారతీయుల ప్రతిభా పాటవాలకు అంతర్జాతీయంగా ఎనలేని గుర్తింపును సాధిస్తున్నాయి. ఈ కారణంగానే సమకాలీన భారతీయ వాణిజ్య విజయాలకు ఐటీ సంస్థలు ప్రతీకలుగా వెలుగొందుతున్నాయి. ఇటీవల కొంతకాలంగా ఐటీ సంస్థలకు అదనంగా భారతీయ ఇంజినీరింగ్, మౌలిక సదుపాయాల సంస్థలూ విదేశాలలో విజయవంతంగా విస్తరిస్తున్నాయి. ఇది శుభ పరిణామం. ఇంజినీరింగ్, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రపంచంలో అగ్రభాగాన నిలిచే చమురు నిక్షేపాల నెలవులు అయిన గల్ఫ్ అరబ్బు దేశాలలో ఈ సంస్థలు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి.

వాస్తవానికి భారతీయ ఇంజినీరింగ్, నిర్మాణ రంగ సంస్థలకు అరబ్బు దేశాలు కొత్త కాదు. చమురు ఎగుమతి ఆరంభ కాలం (1970వ దశకం)లో టాటా గ్రూప్ భాగస్వామి అయిన అగ్రగామి కాంట్రాక్టింగ్ కంపెనీ 'షాపుర్జీ పల్లోంజీ' గల్ఫ్ దేశాలలో సివిల్ నిర్మాణాలను విరివిగా చేపట్టింది. ఈ ఎడారి దేశాలలో మట్టి సరిగ్గా అందుబాటులో ఉండదు. దీంతో అవసరమైన మట్టిని షాపుర్జీ పల్లోంజీ కంపెనీ భారతదేశం నుంచి నౌకలలో తీసుకువచ్చేది. అప్పుడే ఆ కంపెనీ యువ ఇంజినీరు ఎ.పి.జితేందర్ రెడ్డిని కూడా ఉద్యోగ వీసాపై గల్ఫ్‌కు తీసుకువచ్చింది. సుదీర్ఘకాలం అరబ్బు దేశాలలో ఉన్న జితేందర్ దేశానికి తిరిగి వెళ్లి పార్లమెంటుకు పోటీ చేసి ఎన్నికయ్యారు. ఎలక్ట్రో--మెకానికల్ రంగంలో ప్రముఖ భారతీయ సంస్థ 'ఎల్ అండ్ టీ' పూర్తి చేసిన 65 బిలియన్ డాలర్ల విలువైన పనులలో దాదాపు సగం సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతర్ దేశాలకు చెందినవే కావడం విశేషం. ఎడారి ఉష్ణోగ్రతలో ఎయిర్ కండిషన్ ఇంజినీరింగ్ భారీ కాంట్రాక్టులను ప్రపంచ దిగ్గజ బహుళజాతి సంస్థలతో పోటీపడి ఎల్ అండ్ టీ విజయవంతంగా పూర్తిచేసింది. మారుమూల ఇసుక ఎడారుల గుండా హై వోల్టేజీ విద్యుత్ లైన్ల నిర్మాణంలో కూడా ఎల్ అండ్ టీ తన విశిష్టతను చాటింది. గల్ఫ్ దేశాలలో పైపులైను వ్యవస్థ అత్యంత కీలకమైనది. నీటి వనరులు లేని ఈ ఎడారి దేశాలలో వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్ర తీరం నుంచి శుద్ధి చేసిన ఉప్పు నీటిని నగరాలకు సరఫరా చేయడం, చమురును నౌకాశ్రయాల వరకు రవాణా చేయడానికి పైపులు ప్రధాన ఆధారాలు. ఈ పైపుల నిర్మాణం, సరఫరా పనుల్లో భారతీయ సంస్థలే ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. చమురు పైపుల నిర్మాణం, నిర్వహణలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నిపుణులు పెట్టింది పేరు.

గల్ఫ్ దేశాలు అంటే చమురు, గ్యాస్‌కు మారుపేరు. ఈ దేశాలలో ప్రతి వ్యవస్థ ఈ రంగంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుసంధానమై ఉంటుంది. నిరంతర విస్తరణ, నిర్వహణ పనులు ఉండే ఈ రంగంలో ఇప్పటి వరకు భారతీయ సంస్థలు ఏవీ కూడా పోటీపడలేదు. సాధారణంగా అమెరికా, జర్మనీ, బ్రిటన్ దేశాల ఇంజినీరింగ్ సంస్థలే ఇందులో సదా అగ్రగాములుగా ఉంటాయి. ప్రప్రథమంగా భారతీయ సంస్థలు అందునా తెలుగు రాష్ట్రాలకు చెందిన సంస్థలు చమురు రంగంలో సాహసోపేతంగా అడుగుపెడుతున్నాయి. చమురు ఉత్పాదకతలో విడుదలయ్యే వివిధ రసాయనాలను వేరు చేస్తూ నికర చమురును తీయడం ఒక ముఖ్య ప్రక్రియ. ఇందుకు అవసరమైన ప్లాంట్లను సాధారణంగా పాశ్చాత్య దేశాల సంస్థలు మాత్రమే నిర్మిస్తాయి. ఈ రకమైన నిర్మాణ పనుల కాంట్రాక్టును హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ సంస్థ కువైత్‌లో దక్కించుకుని ప్రపంచ ఇంజినీరింగ్ సంస్థలను ఆశ్చర్యానికి గురిచేసింది. 381 మిలియన్ డాలర్ల ఈ కాంట్రాక్టు చమురు రంగంలో భారతీయ సంస్థల ప్రాబల్యానికి ఒక తిరుగులేని నిదర్శనం. ఇంతకు ముందూ కువైత్ చమురు సంస్థ నౌకదానిలో 225 మిలియన్ డాలర్ల కాంట్రాక్టును మేఘా సంస్థే దక్కించుకుంది. సౌదీలో 300 కిలోమీటర్ల పైపు లైను ద్వారా మక్కా పుణ్యక్షేత్రానికి ఐదు లక్షల క్యూసెక్కుల మంచి నీరు సరఫరా చేసే అర్హత పొందిన సంస్థల జాబితాలో కూడా మేఘా ఉన్నది.

తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రోగ్రెసివ్, రాంకీ, జి.యం.ఆర్ సంస్థలు గతంలో వివిధ రంగాలలో కొన్ని పనులు చేసినా కీలకమైన చమురు రంగంలో మేఘా ప్రవేశమే భారతీయ కంపెనీలకు ఒక కొత్త ప్రారంభమని చెప్పవచ్చు. భారత వాణిజ్య విజయాలలో ఇదొక ఉజ్వల అధ్యాయం. ప్రపంచ వ్యాప్తంగా హైదరాబాద్ ఐటీ సంస్థల జైత్రయాత్రను ఇంజినీరింగ్ సంస్థలూ కొనసాగించాలి.

# ఈడీ దూకుడు...

**విజయవాడ, సెప్టెంబర్ 23,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో దశాబ్దంలోనే అతిపెద్ద ఆర్థిక అక్రమంగా విచారణ ఎదుర్కొంటున్న రూ.3,200 కోట్ల లిక్కర్ స్కామ్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అడుగులు సంచలనం రేపుతున్నాయి. కేవలం పైస్థాయి ప్రకటనలకే పరిమితం కాకుండా.. అక్రమ రవాణా, కమీషన్ల వసూలు, షెల్ కంపెనీల ద్వారా నిధుల మళ్లింపు వంటి ప్రతి చిన్న లావాదేవీని బయటకు తీస్తూ ఈడీ అధికారులు అరెస్టుల పర్వాన్ని ముమ్మరం చేశారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌లతో పాటు ఐటీ మాజీ సలహాదారు రాజ్ కేసిరెడ్డిని అరెస్ట్ చేయడం, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు ఈడీ సమన్లు జారీ చేయడం ఈ కేసు తీవ్రతకు అద్దం పడుతోంది.ఏపీ బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ లిక్కర్ స్కామ్‌లోని అసలు సూత్రధారిని, బిగ్ హెడ్‌ను అరెస్ట్ చేయాల్సిందే అని డిమాండ్ చేస్తూ ప్రత్యక్షంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేరును ప్రస్తావించడం రాజకీయంగా కలకలాన్ని రేపింది. సిట్ చార్జ్‌షీట్లతో పాటు ఈడీ నమోదు చేసిన విచారణల్లోనూ మద్యం అమ్మకాలను ప్రభుత్వ నియంత్రణలోని డిజిటల్ పేమెంట్లు లేకుండా నగదు రూపంలోనే సాగించడం, నిర్దిష్ట బ్రాండ్లకే అనుకూలంగా విధానాలు మార్చడం వెనుక నాటి ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాలు ఉన్నాయనేది విపక్షాల ప్రధాన ఆరోపణ.ఈడీ దర్యాప్తు సరళిని పరిశీలిస్తే.. ఏజెన్సీలు ఎప్పుడూ కిందిస్థాయి నుండి పైస్థాయికి వ్యూహాన్ని అనుసరిస్తాయి. ముందుగా కేటాయింపులు పొందిన డిస్టిలరీలు, రవాణా కాంట్రాక్టర్లు, వసూలు ఏజెంట్ల వద్ద నుంచి సేకరించిన రికార్డులు, వాట్సాప్ చాట్లు, గూగుల్ టేక్–అవుట్ డేటాను విశ్లేషించి మనీ ట్రయల్ ను నిర్ధారిస్తాయి. ఇప్పటికే జగన్ ముఖ్య కార్యదర్శి ధనంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి , మిథున్ రెడ్డి వంటి అత్యంత ఆప్తుల ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించి కీలక పత్రాలు దక్కించుకోవడం ద్వారా, ఈ కేసు దారంతా చివరికి వైఎస్ జగన్ చుట్టూనే తిరిగేలా పావులు కదుపుతున్నారు. లిక్కర్ పాలసీ మార్పుల ద్వారా వచ్చిన రూ.1,048 కోట్లకు పైగా కిక్‌బ్యాక్‌ల నిధులు హవాలా మార్గాల్లో, షెల్ కంపెనీల ద్వారా ఎక్కడికి మళ్లాయనే సాంకేతిక ఆధారాలను ఈడీ సేకరిస్తోంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కూడా సరిగ్గా ఇదే తరహాలోనే కిందిస్థాయి అధికారుల నుంచి మొదలై చివరికి నాటి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ దాకా దర్యాప్తు ముడిపడి అరెస్టులకు దారితీసింది. ఇప్పుడు ఏపీలో కూడా ఈడీ అదే మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద బలమైన ఆధారాలు పొందుపరిస్తే, జగన్‌కు నోటీసులు జారీ చేయడం లేదా విచారణకు పిలవడం అనివార్యంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడిని నేరుగా అరెస్ట్ చేయడమనేది కేవలం ఆరోపణల ఆధారంగా సాధ్యపడదు. ఆయనకు నేరుగా లబ్ధి చేకూరినట్లు డైరెక్ట్ మనీ ఫ్లో సాక్ష్యాధారాలు కోర్టు ముందు నిలబడేలా ఈడీ చూపించాల్సి ఉంటుంది. ఒకవేళ కేవలం అధికారుల ప్రమేయం మాత్రమే తేలితే.. పొలిటికల్ మాస్టర్‌మైండ్‌గా ఆరోపణలు చేసినప్పటికీ, ప్రత్యక్ష చట్టపరమైన చర్యల నుంచి జగన్ తప్పించుకునే వెసులుబాటు కూడా ఉంటుందని న్యాయ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈడీ రికార్డు స్థాయి కస్టడీ విచారణలు చూస్తుంటే.. రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో ఈ లిక్కర్ స్కామ్ భూకంపం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. ఒకవేళ మనీ ట్రయల్ ఆధారాలు జగన్‌కు నేరుగా ముడిపడితే.. అది వైఎస్ఆర్‌సీపీ భవిష్యత్తుకే కాకుండా, రాష్ట్ర రాజకీయ సమీకరణాలకే అతిపెద్ద టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# ల్యాండ్ పూలింగ్ అడుగులు

**గుంటూరు, సెప్టెంబర్ 23,** : ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతి నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. రాజధాని విస్తరణ, మౌలిక వసతుల కల్పన కోసం నిర్వహిస్తున్న రెండో విడత భూసమీకరణ ప్రక్రియకు భూములిచ్చేందుకు రాజధాని ప్రాంత రైతులు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా వైకుంఠపురం గ్రామ పరిధిలోని మాదల కుటుంబం తమకు చెందిన 14.365 ఎకరాల భూమిని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీఏ కు అందజేసేందుకు అంగీకరించింది. రాజధాని నిర్మణంలో భాగస్వామ్యం కావడం పట్ల ఆ రైతు కుటుంబ సభ్యులు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు.రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాదల శ్రీనివాసరావు కుటుంబసభ్యులు సీఆర్డీఏ అదనపు కమిషనర్ కొల్లాబత్తుల కార్తీక్‌కు అధికారిక అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సమీకరణలో భాగంగా మాదల శ్రీనివాసరావు నుంచి 4.395 ఎకరాలు, మాదల అప్పారావు నుంచి 4.985 ఎకరాలు, అలాగే మాదల రాంబాబు నుంచి 4.985 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ బి. కన్యాకుమారి, ఇతర అధికారులు పాల్గొని రైతులకు ధన్యవాదాలు తెలిపారు.నవ్యాంధ్ర రాజధాని నగరం ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న తరుణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ల్యాండ్ పూలింగ్‌కు భూములిచ్చిన మాదల కుటుంబ సభ్యులు కోరారు. రెండో విడత భూసమీకరణకు అమరావతి పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, రైతులు పూర్తిస్థాయిలో సహకరించి రాజధాని అభివృద్ధికి తోడ్పడాలని వారు విజ్ఞప్తి చేశారు.

# దసరా, దీవాళికి స్పెషల్ ట్రైన్స్...

**నెల్లూరు, సెప్టెంబర్ 23,** : పండగలు వచ్చేస్తున్నాయ్.. వచ్చే నెలలో దసరా, దీపావళి రానున్నాయి. ఈ రెండు పండగల నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారా? అయితే, మీకో గుడ్ న్యూస్.. పండగ ప్రయాణికులకు భారత రైల్వే శుభవార్త చెప్పింది.పండగల సమయంలో రైళ్లపై పెరగనున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా 100 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ స్పెషల్ ట్రైన్లు నవంబర్ వరకు వివిధ మార్గాల్లో నడవనున్నాయి. ఇప్పటికే కొన్ని రైళ్లకు బుకింగ్స్ ప్రారంభమయ్యాయి.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, అస్సాం, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలను కలుపుతూ ఈ ప్రత్యేక సర్వీసులను నడపనున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల మీదుగా వెళ్లే పలు రైళ్లు ప్రయాణికులకు ఉపయోగపడనున్నాయి.

చర్లపల్లి--నాగర్‌కోయిల్ (07535) ప్రత్యేక రైలు సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 23 వరకు ప్రతి శుక్రవారం నడుస్తుంది. నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, చెన్నై ఎగ్మోర్, తిరుచిరాపల్లి తదితర స్టేషన్లలో ఆగుతుంది.

అలాగే, చర్లపల్లి--శ్రీకాకుళం (07037) రైలు అక్టోబర్ 6 నుంచి నవంబర్ 24 వరకు, తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం--చర్లపల్లి (07038) రైలు అక్టోబర్ 7 నుంచి నవంబర్ 25 వరకు సర్వీసులు అందించనున్నాయి. ఈ రైళ్లు నల్లగొండ, మిర్యాలగూడ, గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, విజయనగరం తదితర స్టేషన్లలో ఆగుతాయి.మరోవైపు.. ప్రయాగ్‌రాజ్--తిరునెల్వేలి (04171) ప్రత్యేక రైలు కూడా తెలుగు రాష్ట్రాల మీదుగా నడుస్తుంది. ఈ సర్వీసు రామగుండం, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు తదితర ప్రాంతాలను కలుపుతుంది

# ‘సర్’పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే




దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్?ఐఆర్?)లో పలు రాష్ట్రాల్లో ఓటర్ల పేర్ల తొలగింపుపై ఎన్నికల కమిషనర్లు సుఖ్ బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన మీడియా కథనంపై ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. కమిషన్ జారీచేసే అన్ని అధికారిక ఆదేశాలు, నిర్ణయాలు, పరిపాలనాపరమైన సూచనలకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని వెల్లడించింది. సర్ ప్రక్రియపై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే అని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకుతావులేదని ఈసీ తెలిపింది. ఇవన్నీ ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం నిర్దేశించిన చట్టబద్ధమైన విధానాల ప్రకారమే జరుగుతాయని తెలిపింది. అయితే, ఏ సంస్థలోనైనా నిర్ణయాలు తీసుకునే ముందు జరిగే చర్చల్లో భిన్నాభిప్రాయాలు సాధారణమేనని పేర్కొంది. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తన రాజ్యాంగవిధులను పూర్తి చిత్తశుద్ధితో నిర్వర్తించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఈసీ పునరుద్ఘాటించింది. ముసాయిదా దశలో కమిషన్ సభ్యులు అడిగే ప్రశ్నలు లేదా ఇచ్చే సూచనలు, ఓటర్ల హక్కులను కాపాడేందుకు చేసే పరిపాలనా ప్రక్రియలో భాగమేనని వివరించింది. ఎన్నికల వ్యవస్థను మెరుగుపరచటానికి కేవలం ముగ్గురు కమిషనర్లు మాత్రమే కాకుండా కమిషన్‌లో ప్రతి అధికారి సూచనలు ఇవ్వటానికి పూర్తి అధికారం కలిగి ఉన్నారని ఈసీ స్పష్టం చేసింది.

**అసలేం జరిగింది?**

ఎస్ఐఆర్ ప్రక్రియ దేశవ్యాప్త అమలు ముగ్గురు కమిషనర్ల పర్యవేక్షణలో జరుగుతోంది. అయితే, ఈ? ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లలో ఇద్దరైన సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి, పదేపదే ప్రశ్నలు లేవనెత్తారని ఓ వార్తా పత్రిక ఇటీవల వెల్లడించింది. తమకు తెలియకుండానే తీసుకున్న నిర్ణయాలు, జారీ చేసిన ఆదేశాలపై సుఖ్?బీర్? సింగ్?, వివేక్? జోషి గత 10 నెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆ వార్తా పత్రిక నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. సర్ ప్రక్రియలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తాయి. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠను, విశ్వసనీయతను ఆయన పూర్తిగా దిగజార్చారని ఆరోపించాయి. తక్షణమే ఆయన్ను సీఈసీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశాయి. ఈసీని ఏదో అదృశ్యశక్తి నడిపిస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. మెజారిటీ సభ్యుల ఆమోదం లేకుండా తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకపక్షంగా భావించాల్సి ఉంటుందని పేర్కొంది. ఓటుచోరీ ద్వారా బీజేపీ, ఆర్?ఎస్?ఎస్?, ఈసీ దేశద్రోహానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ బుధవారం ఆరోపించారు. ఓట్ల చోరీ అనేది రాజ్యాంగంపై ప్రత్యక్ష దాడి అని దయ్యబట్టారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఈసీ అధికారులను గతంలో హెచ్చరిస్తూ తాను చేసిన వ్యాఖ్యలను ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

**కోట్లాది మంది పేర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చారు!**

మరోవైపు, పైస్థాయి నుంచి వచ్చిన ఆదేశాలతో కోట్లాది మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించి, బోగస్ ఓట్లను చేర్చారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. సర్ ప్రక్రియను రద్దు చేసి సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని ఆప్ జాతీయ సమన్వయకర్త కేజ్రీవాల్ అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో ఈసీ ఏకచ్ఛత్రాధిపత్యంగా మారిందని సీపీఎం దుయ్యబట్టింది. వెంటనే పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి సీఈసీ అభిశంసన ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ జైలుకు వెళ్లటం ఖాయమని శివసేన-యూబీటీ ఎంపీ సంజయ్ రౌత్ జోస్యం చెప్పారు. ఆయనను వెనుక ఉండి నడిపిస్తున్న పెద్దలు దేశం విడిచి పారిపోవడం ఖాయమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సీఈసీని అభిశంసించాల్సిన సమయం ఆసన్నమైందని టీఎంసీ రాజ్యసభాపక్ష నేత డెరిక్ ఒబ్రెయిన్ అన్నారు.

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ



భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులకు అధిష్ఠానం రాష్ట్రాల బాధ్యతలను అప్పగించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో-ఇన్‌ఛార్జిలను నియమించింది. ఏపీకి ఇన్‌ఛార్జ్?గా అరవింద్ భదౌరియా, తెలంగాణ ఇన్‌ఛార్జ్?గా సునీల్ భన్సల్‌ను నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బంగాల్ బాధ్యతలను కూడా సునీల్ భన్సల్‌కు అప్పగించారు. అనిల్ బలూని బీజేపీ కమ్యూనికేషన్ సెల్ కో-ఆర్డినేటర్‌గా, ఆశిష్ అగర్వాల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ చేసిన ఈ నియామకాలన్నీ తక్షణమే అమల్లోకి వస్తాయి అని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. దేశ రాజధాని దిల్లీకి వినయ్ సహస్రబుద్ధేను ఇన్‌ఛార్జిగా నియమించారు. సీనియర్ బీజేపీ నేత వినయ్ సహస్రబుద్ధే దిల్లీకి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించనుండగా, జమ్‌యాంగ్ సెరింగ్ నామ్‌గ్యాల్, దర్శన జర్దోష్ సహ-ఇన్‌ఛార్జ్‌లుగా ఉంటారు. హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు స్మృతి ఇరానీ ఇన్‌ఛార్జ్?గా వ్యవహరించనున్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ఒడిశా ఇన్‌ఛార్జ్?గా బాధ్యతలు అప్పగించారు. పార్టీ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్‌కు తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలపైన బీజేపీ దృష్టి సారించారు. ఈ మేరకు బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. జగదీష్ పటేల్, మేధా కులకర్ణి, ప్రదీప్ వర్మ, ఆనంద్ ఓజా సహ-ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తారు. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న మరో రాష్ట్రమైన గుజరాత్‌కు రాజ్యసభ ఎంపీ తరుణ్ చుగ్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. పంజాబ్‌తో పాటు జమ్మూ కాశ్మీర్‌కు సతీష్ పూనియాను ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. దిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా, రాజ్యసభ ఎంపీ అల్కా గుర్జార్‌లను సహ-ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. అటు ఎన్నికలు జరిగే మణిపుర్ బాధ్యతలను అసోంకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజీవ్ రాయ్‌కు అప్పగించారు. కేంద్ర మాజీ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్‌కు గోవా బాధ్యతలు అప్పగించారు.

బీజేపీ ఉపాధ్యక్షుడు బైజయంతి జై పాండాను మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా నియమించగా, అమిత్ మాలవీయ, సదానంద షెట్ తనవాడే, కమల్‌జీత్ సెహ్రావత్ సహ-ఇన్‌ఛార్జ్‌లుగా నియమితులయ్యారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీకి హరియాణ, ఛత్తీస్‌గఢ్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించగా, మరో జాతీయ ప్రధాన కార్యదర్శి హరీష్ ద్వివేది బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. జాతీయ కార్యదర్శి స్వదేశ్ సింగ్ సహ-ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లవ్ కుమార్ దేబ్‌ను మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.

**కొత్త టీమ్‌తో ఎన్నికల వ్యూహం**

ఇదిలా ఉండగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీమ్‌ను ఇటీవలె ప్రకటించారు. అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త బృందాన్ని నియమించారు. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా అమేథీ మాజీ ఎంపీ స్మృతి ఇరానీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, సతీశ్ పూనియా, గజేంద్ర పటేల్, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో పలువురు సీనియర్ నేతలను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. మాజీ రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ పాండా, డీ పురందేశ్వరి తదితరులకు ఈ జాబితాలో చోటు దక్కింది. మొత్తం 13 మంది కొత్త ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం విశేషం.

# సరిహద్దు ఉగ్రవాదాన్ని పరిష్కరించాలి!




భారత్ అంతర్గత విషయాలపై మాట్లాడే అధికారం ా×జకి లేదని విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు పూర్తిగా భారత్‌లో అంతర్భాగమని, రాజకీయ ప్రేరేపిత ప్రచారాలతో ఈ వాస్తవాన్ని ఎప్పటికీ మార్చలేరని భారత విదేశాంగ శాఖ కుండబద్దలు కొట్టింది. న్యూయార్క్‌లో జరిగిన ా×జ కాంటాక్ట్ గ్రూప్ భేటీకి అజర్‌బైజాన్, పాకిస్థాన్, తుర్కియే, సౌదీ అరేబియా, నైగర్ విదేశాంగమంత్రులు హాజరయ్యారు. సమావేశం తర్వాత విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో భారత్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను విదేశాంగ శాఖ తోసిపుచ్చింది. ప్రేరేపిత కథనాలను ా×జ పదేపదే సమర్థించడం ఆ సంస్థ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శించింది. తప్పుడు ప్రచారానికి వేదిక కల్పించడం మానుకొని ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్‌కు సరైన సలహా ఇవ్వాలని ా×జకి సూచించింది.

ఇందుకు సంబంధించి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ పోస్టులో స్పందించారు. “భారతదేశానికి పూర్తిగా అంతర్గతమైన విషయాలపై తీర్పు చెప్పడానికి ా×జకి ఎటువంటి అధికారమూ లేదు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు భారత్?లో అంతర్భాగం. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతగా ప్రచారం చేసినా ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరు” అని తేల్చి చెప్పారు.? వ్యతిరేక ప్రచారాల కోసం తమ వేదికను ఉపయోగించుకోవద్దని, దానికి బదులుగా ఈ ప్రాంతంలో అస్థిరతకు మూలకారణమైన సరిహద్దు ఉగ్రవాదాన్ని పరిష్కరించాలని భారత్? ఓఐసీని కోరింది. “భారత్?పై బురదజల్లేందుకు పాకిస్థాన్‌కు అవకాశం ఇవ్వడానికి బదులుగా, ఆ దేశానికి తగిన బుద్ధి చెప్పాలి. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తూ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న రికార్డు పాకిస్థాన్‌కు ఉంది. తొలుత పాకిస్థాన్ తన భూభాగంలో ఉన్న ఉగ్రవాద ముప్పుపై దృష్టి సారించి, అంతర్గత సమస్యలను పరిష్కరించుకునేలా ఓఐసీ కౌన్సిలింగ్ ఇవ్వాలి” అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**పరిస్థితులు దారుణంగా ఉన్నాయి!**

గతేడాది మే నెలలో జరిగిన పహల్గాం దాడికి వ్యతిరేకంగా భారత్ జరిపిన సైనిక చర్యను ఈ కూటమి తప్పుబట్టిందని భారత్ పేర్కొంది. ఉగ్రవాదాన్ని సమర్థిస్తూ, పాకిస్థాన్ ప్రభుత్వానికి సంఘీభావం తెలపడం ఓఐసీ పక్షపాత వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, పాక్? ఆక్రమిత జమ్మూకశ్మీర్, గిల్గిట్-బాల్టిస్థాన్?లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ముఖ్యంగా, పెరుగుతున్న ఇంధన ధరలు, బలహీనమైన పర్యటక కార్యకలాపాలు, దీర్ఘకాలిక ఆంక్షల కారణంగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాక్? ఆక్రమిత జమ్మూకశ్మీర్ నివాసితులు, వ్యాపారాలు, విద్యార్థులపై ప్రభావం చూపుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలు, పర్యాటకం మాత్రమే ఈ ప్రాంతానికి ప్రధాన ఉపాధి వనరులుగా మిగిలిపోవడంతో పరిస్థితి మరింత కష్టంగా మారిందని పీఓకే స్థానిక నివాసి పేర్కొన్నారు. “పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది. లాక్‌డౌన్ ఉంది, ద్రవ్యోల్బణం కూడా పెరుగుతోంది. ఇటీవల పెట్రోల్ ధరల పెరుగుదల జీవన వ్యయాన్ని మరింత పెంచింది. 90 రోజులు గడిచినా, పీఓకేలో ఇప్పటికీ ఇంటర్నెట్ సేవలు లేవు. మొబైల్ సేవలకు అంతరాయం కలగడంతో ప్రజలు కాల్స్ చేసుకోవడం కూడా కష్టంగా మారింది” అని హమీద్ అన్నారు. అయితే, జూన్ నుంచి పీఓకేలో పదేపదే జరుగుతున్న నిరసనలతో పాటు ఆర్థిక ఒత్తిళ్లు కూడా తలెత్తాయి. ఈ నిరసనల్లో ధరలు, విద్యుత్ ఖర్చులు, విద్య ఇతర ప్రాథమిక సమస్యలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్ మానవ హక్కుల మండలి, ముఖ్యంగా రావల్కోట్, పూంచ్, సుధనూటి జిల్లాల్లో 100 రోజులుగా కొనసాగుతున్న నిరసనలు, అశాంతిపై ఇటీవల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కౌన్సిల్ పోస్ట్ ప్రకారం, ఈ దీర్ఘకాలిక పరిస్థితి అనిశ్చితిని సృష్టించిందని, పీఓకే అంతటా విస్తృత ప్రభావాన్ని చూపుతోందని తెలిసింది.

## దక్షిణాఫ్రికాలో దారుణం

దక్షిణాఫ్రికాలో ఘోర కాల్పుల ఘటన చోటుచేసుకుంది. క్వాజులు-నాటల్ ప్రావిన్స్‌లోని క్వామాఖుతా పట్టణంలో దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీసులు బుధవారం వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, మంగళవారం రాత్రి పట్టణంలోని జికో ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. ఒక ఇంట్లో 13 మంది పురుషులు, ఓ గర్భిణీ పార్టీ చేసుకుంటుండగా, ముగ్గురు సాయుధ దుండగులు ఒక్కసారిగా లోపలికి ప్రవేశించారు. వారు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో గర్భిణీ సహా 10 మంది అక్కడికక్కడే మరణించారు. గాయపడిన నలుగురిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 11కి చేరింది. ఈ ఘటనపై సౌత్ ఆఫ్రికన్ పోలీస్ సర్వీస్ యాక్టింగ్ నేషనల్ కమిషనర్ పులెంగ్ డింపేన్ తీవ్రంగా స్పందించారు. నిందితులను పట్టుకునేందుకు 72 గంటల ప్రత్యేక ఆపరేషన్‌కు ఆదేశించారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమీకరించి, ఈ అమానుషానికి పాల్పడిన వారిని త్వరితగతిన పట్టుకుని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రాథమిక దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. మృతుల్లో కొందరికి నేరచరిత్ర ఉన్నట్లు, వారు చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు పోలీసు క్రైమ్ ఇంటెలిజెన్స్ విభాగం రికార్డులను బట్టి తెలుస్తోంది. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ఆ వివరాలను వెల్లడించేందుకు పోలీసులు నిరాకరించారు. కాల్పులకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని వారు పేర్కొన్నారు. కాగా, ఇదే ప్రావిన్స్‌లోని దర్బన్‌లో గత ఏప్రిల్‌లో జరిగిన మరో కాల్పుల ఘటనలో ఇద్దరు మరణించారు.

## సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే!

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలిసి కూడా సీఈసీ వాటిని అనుమతించి ఉంటే, అటువంటి చర్య దేశద్రోహం కిందకే వస్తుందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం తన వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నీలంబూరులో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరులో అక్రమాలు చోటుచేసుకున్నాయని, కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వెలువడిన మీడియా కథనాలపై ఆమె స్పందించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి “అత్యంత ప్రమాదకరం” అని ఆమె అభివర్ణించారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సందర్భంగా పేర్ల తొలగింపు సహా పలు ఇతర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అసమ్మతి వ్యక్తం చేశారన్న కథనాలను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి అక్రమంగా తొలగించారని గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలను ఆమె గుర్తుచేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకపోతే లేదా ఈసీయే అక్రమాలకు సహకరిస్తే, అది ప్రజాస్వామ్యంపై జరిగిన గొడ్డలిపెట్టుగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల కమిషన్ ఇదివరకే స్పష్టం చేయడం గమనార్హం.

## ‘ఓట్ల చోరీ’ ఆరోపణల్లో వాస్తవం లేదు

ఎన్నికల కమిషన్ (ఈసీ)లో విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలపై బీజేపీ స్పందించింది. కమిషనర్ల మధ్య అధికారిక చర్చలు, సంప్రదింపులు జరగడం ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని స్పష్టం చేసింది. ఓటర్ల జాబితా సవరణ విషయంలో విపక్షాలు చేస్తున్న ‘ఓట్ల చోరీ’ ఆరోపణలను బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలను ఉదాహరణగా చూపారు. “ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కానీ బెంగాల్‌లో అత్యధికంగా ఓట్లు తొలగించిన 20 స్థానాల్లో 13 సీట్లను టీఎంసీ గెలుచుకోగా, బీజేపీ కేవలం 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. అలాంటప్పుడు మేము ఎలా లబ్ధి పొందుతాం?” అని ఆయన ప్రశ్నించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని షంషేర్ గంజ్ నియోజకవర్గంలో అత్యధికంగా 91,712 ఓట్లు తొలగించగా, అక్కడ టీఎంసీ అభ్యర్థే గెలిచారని, ఆ ఎన్నికల్లో బీజేపీ కనీస పోటీ ఇవ్వలేకపోయిందని గుర్తుచేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు అభ్యంతరం వ్యక్తం చేశారని ఓ పత్రికలో కథనం వెలువడిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. దీనిపై సంబిత్ పాత్రా స్పందిస్తూ, కమిషనర్ల మధ్య చర్చలు జరిగిన మాట వాస్తవమేనని, అయితే చర్చల అనంతరం అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారని ఈసీ స్వయంగా వివరణ ఇచ్చిందని తెలిపారు. ఇదే ప్రజాస్వామ్య సౌందర్యం అని ఆయన వ్యాఖ్యానించారు. 2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల తిరస్కరణకు గురవుతున్న కాంగ్రెస్, ఇతర విపక్షాలు, ఎన్నికల్లో గెలవలేక ఈసీ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై దాడులకు దిగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే మన లక్ష్యం

న్యూఢిల్లీలో నిర్వహించిన ‘ఔ×ాచీ ఐకానిక్ టూరిజం సమ్మిట్’లో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ప్రసిద్ధ వైదిక మంత్రం ‘చరైవేతి.. చరైవేతి’ (ఎల్లప్పుడూ ముందుకు సాగిపోతూనే ఉండు) శ్లోకాన్ని ఉటంకిస్తూ... పర్యాటకరంగం నిరంతర పురోగతికి, దేశ ఆర్థిక రంగానికి ఎలా చోదకశక్తిగా మారుతుందో వివరించారు. భారతదేశం వేగంగా పురోగమిస్తోందని, 2047 నాటికి ‘వికసిత భారత్’ (అభివృద్ధి చెందిన భారత్) సాధించడమే మన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్లోబల్ పర్యాటక పటంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల కల్పన, సాంస్కృతిక వారసత్వ పునరుద్ధరణ, పర్యాటక అనుకూల విధానాలను కేంద్ర మంత్రి వివరించారు. దేశంలో ఆధ్యాత్మిక, పర్యావరణ (ఎకో టూరిజం), వైద్య పర్యాటక రంగాలు విపరీతమైన వృద్ధి నమోదు చేస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ ప్రయాణికులను ఆకర్షించడంతో పాటు స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు విశేషంగా పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## పుంజుకున్న మార్కెట్లు.. సెన్సెక్స్ 299 పాయింట్లు జంప్

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల స్థాయిలో స్థిరపడటంతో ఇన్వెస్టర్లలో ఆందోళనలు తగ్గాయి. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు మళ్లీ మొదలయ్యే అవకాశాలపై ఆశలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను మెరుగుపరిచాయి. దీంతో మెటల్, ఆర్థిక రంగ షేర్లలో కొనుగోళ్లు వెల్లువెత్తాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 299.17 పాయింట్లు (0.40 శాతం) లాభపడి 74,828.25 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 117.80 పాయింట్లు (0.50 శాతం) పెరిగి 23,446.80 వద్ద ముగిసింది. ఇటీవల చోటుచేసుకున్న ఒడుదొడుకుల తర్వాత సూచీలు కోలుకోవడం గమనార్హం. నిఫ్టీలో టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, హిందాల్కో ఇండస్ట్రీస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మెటల్ రంగ సూచీ రెండు శాతానికి పైగా పెరిగింది. ఎఫ్ఎంసీజీ సూచీ కూడా మెరుగ్గా రాణించింది. మరోవైపు ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగడంతో నిఫ్టీ ఐటీ ఈరోజు అత్యంత బలహీనమైన రంగ సూచీగా నిలిచింది. విస్తృత మార్కెట్‌లోనూ కొనుగోళ్ల జోరు కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.70 శాతం పెరగగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.89 శాతం లాభపడింది. చమురు ధరలు స్థిరపడటంతో ఇంధన వ్యయాలపై ఆందోళనలు కొంత తగ్గాయని, దీంతో ఇన్వెస్టర్లు మళ్లీ కొనుగోళ్ల వైపు మొగ్గుచూపారని మార్కెట్ నిపుణులు తెలిపారు. సాంకేతికంగా నిఫ్టీకి 23,450-23,500 స్థాయి తక్షణ నిరోధంగా మారే అవకాశముందని నిపుణులు పేర్కొన్నారు. 23,500 పైన స్థిరంగా కొనసాగితే 23,600 వైపు కదిలే అవకాశం ఉందన్నారు. ఆ స్థాయిని దాటలేకపోతే పరిమిత శ్రేణిలోనే సూచీ కదలొచ్చని తెలిపారు. దిగువన 23,300 వద్ద తక్షణ మద్దతు, 23,200 వద్ద బలమైన మద్దతు ఉందని వివరించారు.

# మహిళల స్కీట్ టీమ్‌కు కాంస్యం



జపాన్‌లో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో భారత షూటర్లు మరోసారి సత్తా చాటారు. మహిళల స్కీట్ టీమ్ ఈవెంట్‌లో రైజా ధిల్లాన్, మహేశ్వరి చౌహాన్, పరినాజ్ ధలివాల్‌తో కూడిన భారత జట్టు కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ముగ్గురు షూటర్లు సమష్టిగా నిలకడైన ప్రదర్శన చేయడంతో భారత్ పతకాల పట్టికలో మరో పతకాన్ని జత చేసుకుంది. మహిళల స్కీట్ టీమ్ పోటీలో భారత బృందం అర్హత దశలో 331 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది. చైనా జట్టు 357 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని దక్కించుకోగా.. కజకిస్థాన్ 336 పాయింట్లతో రజతాన్ని సాధించింది. భారత షూటర్లు చివరి వరకు పోరాడి మూడో స్థానాన్ని నిలబెట్టుకోవడంతో కాంస్య పతకం ఖరారైంది. రైజా ధిల్లాన్, మహేశ్వరి చౌహాన్, పరినాజ్ ధలివాల్ ముగ్గురూ పోటీలో తమ వంతు ప్రదర్శనను సమర్థంగా పూర్తి చేశారు. ముఖ్యంగా కీలక దశల్లో లక్ష్యాలను ఛేదించడంలో చూపిన నిలకడ భారత జట్టుకు ఉపయోగపడింది. ఆసియా క్రీడల్లో మహిళల స్కీట్ టీమ్ విభాగంలో భారత్‌కు లభించిన ఈ పతకం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విజయంతో ఆసియా క్రీడల్లో భారత షూటింగ్ బృందం ఖాతాలో మరో పతకం చేరింది. ఇప్పటికే షూటింగ్‌లో భారత క్రీడాకారులు పలు విభాగాల్లో పతకాలు సాధించగా.. మహిళల స్కీట్ టీమ్ కాంస్యంతో ఆ సంఖ్య ఆరుకు చేరింది. వరుసగా పతకాలు సాధిస్తుండటంతో భారత షూటర్ల ప్రదర్శనపై అంచనాలు మరింత పెరిగాయి. మొత్తంగా 2026 ఆసియా క్రీడల్లో భారత్ సాధించిన పతకాల సంఖ్య ఎనిమిదికి చేరింది. ఇందులో ఒక స్వర్ణం, నాలుగు రజతాలు, మూడు కాంస్య పతకాలు ఉన్నాయి. ఆసియా క్రీడల పోటీలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో భారత్ నుంచి మరిన్ని పతకాలు వస్తాయని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు. షూటింగ్‌తో పాటు ఇతర క్రీడాంశాల్లోనూ భారత అథ్లెట్లు తమ ప్రతిభను చాటేందుకు బరిలోకి దిగుతున్నారు. మహిళల స్కీట్ టీమ్ సాధించిన ఈ కాంస్య పతకం భారత షూటింగ్ బృందానికి మరింత ఉత్సాహాన్ని అందించనుంది. రాబోయే పోటీల్లోనూ భారత షూటర్లు మెరుగైన ప్రదర్శనతో మరిన్ని పతకాలు సాధించేందుకు ప్రయత్నించనున్నారు.



# రషీద్ ఖాన్‌ను వెనక్కి నెట్టిన అబ్రార్

ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అనూహ్య మార్పు చోటుచేసుకుంది. అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ నంబర్ వన్ స్థానాన్ని కోల్పోగా.. పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఎలాంటి మ్యాచ్ ఆడకుండానే అగ్రస్థానానికి చేరుకున్నాడు. 736 రేటింగ్ పాయింట్లతో అబ్రార్ నంబర్ వన్ టీ20 బౌలర్‌గా నిలిచాడు. ఇటీవల భారత్‌తో జరిగిన మూడో టీ20లో రషీద్ ఖాన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసిన అతడు 43 పరుగులు ఇచ్చాడు. ఈ ప్రదర్శనతో రేటింగ్ పాయింట్లు తగ్గడంతో 735 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. అబ్రార్ అహ్మద్ ఫిబ్రవరి తర్వాత అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడలేదు. అయినప్పటికీ రషీద్ పాయింట్లు తగ్గడంతో అబ్రార్‌కు అగ్రస్థానం దక్కింది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపా 700 పాయింట్లతో మూడో స్థానంలో ఉండగా.. ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ నాలుగో స్థానంలో, ఆస్ట్రేలియా బౌలర్ నాథన్ ఎల్లిస్ ఐదో స్థానంలో ఉన్నారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి అత్యుత్తమ స్థానంలో కొనసాగుతున్నాడు. అఫ్గానిస్థాన్‌తో జరిగిన చివరి టీ20కి గాయం కారణంగా దూరమైన వరుణ్.. టాప్-5 నుంచి ఏడో స్థానానికి పడిపోయాడు. మరోవైపు ఇంగ్లండ్ ఆటగాడు జేమీ ఓవర్టన్ 47 స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి చేరుకున్నాడు. భారత ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ 12 స్థానాలు మెరుగుపరుచుకుని 639 రేటింగ్ పాయింట్లతో 15వ స్థానంలో నిలిచాడు.

# టీ20ల్లో భారత్ 200వ విజయం



అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో టీమిండియా సరికొత్త చరిత్ర సృష్టించింది. జపాన్‌తో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో రెండు పరుగుల తేడాతో విజయం సాధించడం ద్వారా భారత్ అంతర్జాతీయ టీ20ల్లో 200 విజయాలు పూర్తి చేసుకున్న తొలి జట్టుగా నిలిచింది. ఈ క్రమంలో పాకిస్థాన్‌తో పాటు ఇతర అంతర్జాతీయ జట్లను వెనక్కి నెట్టి అరుదైన ఘనతను సాధించింది. 291 మ్యాచ్‌లు.. 200 విజయాలు: 2006లో అంతర్జాతీయ టీ20 ప్రయాణాన్ని ప్రారంభించిన భారత్ ఇప్పటివరకు 291 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఏకంగా 200 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. 81 మ్యాచ్‌ల్లో ఓటమి ఎదుర్కొన్న భారత్.. ఒక మ్యాచ్‌ను టైగా ముగించగా, మరో తొమ్మిది మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు. అంతర్జాతీయ టీ20ల్లో ఇంతటి విజయాల సంఖ్యను సాధించిన తొలి జట్టుగా భారత్ రికార్డు సృష్టించింది. పాక్‌కు 24 విజయాల ఆధిక్యం: అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక విజయాలు సాధించిన జట్ల జాబితాలో పాకిస్థాన్ 176 విజయాలతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్ 2005 నుంచి ఇప్పటివరకు 303 టీ20 మ్యాచ్‌లు ఆడింది. భారత్ ప్రస్తుతం పాక్ కంటే 24 విజయాల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లాండ్ దేశవాళీ జట్లలో సోమర్సెట్ 174 విజయాలతో తర్వాతి స్థానంలో ఉండగా.. లాంకషైర్ 166 విజయాలు సాధించింది. ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ కూడా 166 విజయాలతో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్, సర్రే జట్లు 163 విజయాలతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. జపాన్‌తో ఉత్కంఠ పోరు: 200వ విజయం సాధించిన మ్యాచ్‌లో మాత్రం టీమిండియాకు ఊహించని స్థాయిలో పోటీ ఎదురైంది. వర్షం కారణంగా మ్యాచ్‌ను ఐదు ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 4 వికెట్ల నష్టానికి 32 పరుగులు మాత్రమే చేసింది. చిన్న లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన జపాన్ చివరి వరకు పోరాడింది. అయితే భారత బౌలర్లు కీలక సమయంలో వికెట్లు తీసి జపాన్‌ను 3 వికెట్లకు 30 పరుగులకే పరిమితం చేశారు. చివరి ఓవర్‌లో జపాన్ విజయానికి ఎనిమిది పరుగులు అవసరమైన సమయంలో భారత బౌలర్లు ఒత్తిడిని తట్టుకుని అద్భుతంగా బౌలింగ్ చేశారు. చివరి బంతి వరకు ఉత్కంఠ కొనసాగినా.. జపాన్ రెండు పరుగుల దూరంలో నిలిచిపోయింది. దీంతో భారత్ రెండు పరుగుల తేడాతో విజయం సాధించి 200వ అంతర్జాతీయ టీ20 విజయాన్ని నమోదు చేసింది. టీ20ల్లో భారత్ సాధించిన ఈ మైలురాయి ఆ ఫార్మాట్‌లో జట్టు సాధించిన స్థిరమైన విజయాలకు మరో గుర్తింపుగా నిలిచింది. ముఖ్యంగా 200వ విజయం కూడా అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో రావడంతో ఈ రికార్డు మరింత ప్రత్యేకంగా మారింది.

# భారత్‌తో టీ20 సిరీస్‌కు న్యూజిలాండ్ జట్టు

భారత్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు న్యూజిలాండ్ 16 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. స్పిన్ ఆల్‌రౌండర్ మిచెల్ శాంట్నర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఏడాదికి పైగా జాతీయ జట్టుకు దూరంగా ఉన్న ఫాస్ట్‌బౌలర్ ఆడమ్ మిల్నే తిరిగి జట్టులోకి రావడం ఈ ఎంపికలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ జట్టులోని 13 మంది ఆటగాళ్లకు ఈ సిరీస్‌లోనూ చోటు దక్కింది. అయితే స్టార్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర గాయం కారణంగా దూరమయ్యాడు. ఓ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో అతడి కుడి భుజానికి గాయమైంది. దీంతో టీ20 సిరీస్‌కు విశ్రాంతి ఇచ్చారు. వన్డే సిరీస్ నాటికి అతడు కోలుకుంటాడని జట్టు యాజమాన్యం భావిస్తోంది. టీ20 ప్రపంచకప్‌కు గాయం కారణంగా దూరమైన స్పిన్ ఆల్‌రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్ కూడా తిరిగి జట్టులోకి వచ్చాడు. మరోవైపు భారత బ్యాటర్లను ఎదుర్కొనేందుకు న్యూజిలాండ్ బలమైన పేస్ దళాన్ని సిద్ధం చేసింది. జట్టులో ఆడమ్ మిల్నేతో పాటు లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, కైల్ జేమీసన్, జాకబ్ డఫీ, జాక్ ఫౌల్క్స్, నాథన్ స్మిత్ ఉన్నారు. భారత్-న్యూజిలాండ్ టీ20 సిరీస్ అక్టోబరు 22న క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్‌లో తొలి మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. అనంతరం ఇరు జట్ల మధ్య వన్డే, టెస్టు సిరీస్‌లు కూడా జరగనున్నాయి. న్యూజిలాండ్ టీ20 జట్టు: మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, జాక్ ఫౌల్క్స్, మాట్ హెన్రీ, బెవాన్ జాకబ్స్, కైల్ జేమీసన్, ఆడమ్ మిల్నే, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, టిమ్ సీఫెర్ట్, నాథన్ స్మిత్.



# మీరాబాయి మెడలో ఆసియా రజతం

49 కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌లో అద్భుత ప్రదర్శన




భారత స్టార్ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను ఎట్టకేలకు ఆసియా క్రీడల్లో పతకం సాధించారు. ఐచి-నగోయా ఆసియా క్రీడల్లో బుధవారం జరిగిన మహిళల 49 కిలోల విభాగంలో అద్భుత ప్రదర్శన చేసిన మీరాబాయి రజత పతకాన్ని సొంతం చేసుకున్నారు. స్నాచ్‌లో 87 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 111 కిలోలతో మొత్తం 198 కిలోలు ఎత్తి రెండో స్థానంలో నిలిచారు. మీరాబాయి కెరీర్‌లో ఇదే తొలి ఆసియా క్రీడల పతకం. ఒలింపిక్స్‌లో రజతం.. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం.. కామన్వెల్త్ క్రీడల్లో మూడు స్వర్ణాలు.. ఇలా ఎన్నో అంతర్జాతీయ విజయాలు సాధించిన మీరాబాయి ఖాతాలో ఆసియా క్రీడల పతకం మాత్రం ఇప్పటివరకు లేదు. 2014 ఇంచియాన్ ఆసియా క్రీడల్లో తొమ్మిదో స్థానంలో నిలిచిన ఆమె, 2018 జకార్తా క్రీడలకు వెన్ను గాయం కారణంగా దూరమయ్యారు. 2023 హాంగ్‌జౌ క్రీడల్లో నాలుగో స్థానంతో పతకాన్ని త్రుటిలో చేజార్చుకున్నారు. ఈసారి మాత్రం రజతంతో ఆ లోటును భర్తీ చేశారు. స్నాచ్‌లో 83 కిలోలతో పోటీ ప్రారంభించిన 32 ఏళ్ల మీరాబాయి తొలి ప్రయత్నాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. రెండో ప్రయత్నంలో 85 కిలోలు, మూడో ప్రయత్నంలో 87 కిలోలను ఎత్తారు. దీంతో స్నాచ్ ముగిసే సమయానికి మూడో స్థానంలో నిలిచారు. క్లీన్ అండ్ జెర్క్‌లో 111 కిలోల అత్యుత్తమ లిఫ్ట్‌తో రెండో స్థానానికి దూసుకెళ్లి రజతాన్ని ఖాయం చేసుకున్నారు. మీరాబాయి రజతంతో ఆసియా క్రీడల వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్ 28 ఏళ్ల పతక నిరీక్షణకు తెరపడింది. చివరిసారిగా 1998 బ్యాంకాక్ ఆసియా క్రీడల్లో కరణం మల్లేశ్వరి రజత పతకం సాధించారు. ఆ తర్వాత ఈ విభాగంలో భారత్‌కు పతకం దక్కలేదు. ఇప్పుడు మీరాబాయి ఆ సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికారు. ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్ గమ్ అసాధారణ ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. స్నాచ్‌లో 94 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 121 కిలోలతో మొత్తం 215 కిలోలు ఎత్తారు. స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్, మొత్తం బరువు.. మూడు విభాగాల్లోనూ ప్రపంచ రికార్డులు నెలకొల్పారు. ఆసియా క్రీడల్లో ఆమెకు ఇది వరుసగా మూడో స్వర్ణ పతకం. ఇండోనేషియాకు చెందిన లులుక్ దయానా త్రి విజయానా 191 కిలోల మొత్తం బరువుతో కాంస్యం సాధించారు. ఆసియా క్రీడల పతకాన్ని తన ఖాతాలో చేర్చుకున్న మీరాబాయి చాను.. తన సుదీర్ఘ కెరీర్‌లో మిగిలిపోయిన ప్రధాన లోటును ఈ రజతంతో భర్తీ చేసుకున్నారు.

## సంపాదకీయం

రష్యాలో మరోసారి వ్లాదిమిర్ పుతిన్ పార్టీదే హవా. పుతిన్‌కు చెందిన 'యునైటెడ్ రష్యా' పార్టీ 57.83 శాతం ఓట్లు సాధించింది. 2021లో వచ్చిన 49.8 శాతంకంటే ఇది గణనీయమైన పెరుగుదల. 450 స్థానాలున్న డూమా (దిగువసభ)లో, గతంలో ఉన్న 324 స్థానాలనుంచి ఇప్పుడు 355 స్థానాలకు ఈ పార్టీ ఎదగనుంది. ఇది రాజ్యాంగాన్ని సవరించగల మూడింట రెండొంతుల మెజారిటీ, పార్టీ చరిత్రలోనే అతిపెద్ద విజయం. పోలింగ్ శాతం 59.3గా నమోదైంది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి తమ మద్దతును పరీక్షించే సందర్భంగా ఈ ఎన్నికను పుతిన్ అభివర్ణించగా, ఇప్పుడు క్రెమ్లిన్ ఈ ఫలితాన్ని ప్రజలనుంచి వచ్చిన సమాధానంగా చాటుకోనుంది. ఆగస్టులో, యుద్ధాన్ని బహిరంగంగా వ్యతిరేకించే ఏకైక నమోదిత పార్టీ అయిన లిబరల్ 'యాబ్లోకా' జాతీయ జాబితాను రష్యా సుప్రీంకోర్టు బ్యాలెట్‌నుంచి తొలగించింది. మిగిలిన పది పార్టీలూ యుద్ధానికి మద్దతిచ్చేవే. రష్యాలో ఏకైక స్వతంత్ర ఎన్నికల పర్యవేక్షణ సంస్థ 'గోలోస్', దాని సహ అధ్యక్షుడు గ్రిగోరీ మెల్కోన్యాంట్స్‌కు ఐదేళ్ల జైలు శిక్ష పడిన అనంతరం 2025లోనే మూతపడింది. ఓఎస్‌సీఈ పరిశీలకులకు ఆహ్వానమే లేదు. మూడు రోజులపాటు సాగిన పోలింగ్‌లో, 33 ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్ బ్యాలెట్లు వినియోగించగా, పరిశీలకులను అదుపులోకి తీసుకున్నారని, మాస్కోలో ఓటర్లకు పేపర్ బ్యాలెట్లు నిరాకరించారని యాబ్లోకా ఆరోపించింది. ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగాల్లోనూ పోలింగ్ నిర్వహించగా, దీన్ని యూరోపియన్ యూనియన్ ఒక బూటకమని పేర్కొంది. ఎన్నికల యంత్రాంగం మొత్తం ముందుగా నిర్ణయించిన ఫలితాన్ని ధృవీకరించే తంతుగానే మిగిలిపోయింది తప్ప, ప్రజాభిప్రాయాన్ని నిజాయితీగా ప్రతిబింబించే వేదికగా పనిచేయలేదు.

కమ్యూనిస్టు పార్టీ 13.81 శాతం, ఎల్‌డీపీఆర్ 8.98 శాతం, న్యూ పీపుల్ 7.96 శాతం ఓట్లు సాధించాయి. కాగితంపై చూస్తే ఇది బహుళత్వంలా కనిపిస్తుంది. కానీ ఆచరణలో, పెద్ద విషయాలపై ఈ పార్టీలన్నీ యునైటెడ్ రష్యాతోనే గొంతు కలుపుతాయి. బ్యాలెట్ పేపర్‌ను రద్దీగా చూపించడానికే ఇవి ఉనికిలో ఉన్నాయి తప్ప, ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని అందించడానికి కాదు. రష్యాలో ప్రజాస్వామ్యం పనిచేసే తీరు ఇదే, రూపాలను కాపాడుతూ, సారాంశాన్ని తొలగించడం. ఇక్కడ లోపించిన అసలైన అంశం అనిశ్చితి. అధ్యక్ష పదవిని డూమా తనిఖీ చేయదు, కేవలం దాని నిర్ణయాలపై ముద్ర వేస్తుంది. పుతిన్ స్వయంగా యునైటెడ్ రష్యా పార్టీలో సభ్యుడు కూడా కాదు. దీనివల్ల తాను నడిపిస్తున్న యంత్రాంగానికి ఆయన అతీతంగా నిలబడగలుగుతున్నారు. ఇప్పుడు అసలైన ప్రశ్న –ఆయన వైదొలిగితే ఏమవుతుంది? వచ్చే నెల పుతిన్ వయసు 74 నిండనుంది. ఆయన ప్రస్తుత పదవీకాలం 2030 వరకూ ఉండగా, 2020లో చేసిన రాజ్యాంగ సవరణలు ఆయనను 2036 వరకూ, అంటే 83 ఏళ్ల వయసు వచ్చేదాకా అధికారంలో కొనసాగేందుకు అనుమతిస్తాయి. ఇన్నేళ్లుగా ఏ ప్రత్యర్థినీ ఎదగనివ్వకపోవడంతో, స్పష్టమైన వారసుడు అంటూ ఎవరూ లేరు. రాజ్యాంగం ప్రకారం ప్రధాని మిఖాయిల్ మిషుస్టిన్ తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారు, కానీ భద్రతా వర్గాల్లో

### అధికార వారసత్వ ప్రశ్న!

ఆయనను ఒక 'బయటి వ్యక్తి'గానే చూస్తారు. దీర్ఘకాలంగా క్రెమ్లిన్ అధికార కేంద్రానికి దూరంగా, పరిపాలనా వ్యవహారాలకే పరిమితమైన నేపథ్యం ఆయనకు ఉండటమే దీనికి కారణం. భద్రతా మండలి కార్యదర్శి, పుతిన్ మాజీ బాడీగార్డ్ అయిన అలెక్సీ డ్యుమిన్‌వంటి పేర్లు తరచూ చర్చల్లోకి వస్తున్నాయి. అయితే ఈ వారసత్వ పోటీలో ఉన్నవారంతా పుతిన్ నేపథ్యాన్ని, ఆయన భయాలనే పంచుకునే చిన్నవర్గమే. ఎక్కువమంది గూఢచర్య, భద్రతా వ్యవస్థల నుంచి ఎదిగినవారే కావడం గమనార్హం.

ఈ కొత్తగా వచ్చిన సూపర్ మెజారిటీని వారసత్వ బీమాగా చూడొచ్చు. ఇంతటి విధేయమైన డూమా, లోపలి వర్గం ఏకాభిప్రాయానికి వచ్చిన దేన్నయినా ఆమోదముద్ర వేయగలదు, ఎంపిక చేసిన వారసుడి నుంచి, పూర్తిగా తిరగరాసిన నిబంధనావళి వరకూ ఏదైనా సరే. ఇక్కడ ప్రమాదం ప్రజాస్వామ్యబద్ధమైన అధికార మార్పిడి కాదు, మధ్యవర్తి వైదొలిగినప్పుడు వర్గాల మధ్య చెలరేగే అధికార పోరు. అయిదో ఏడాదిలోకి అడుగుపెట్టిన యుద్ధంతో అల్లాడుతున్న దేశంలో, తమ ఓటర్లను ఎప్పుడూ ఎంపిక చేసుకునే అవకాశమే అడగని పరిస్థితుల్లో ఇది జరగనుంది.

ఇలాంటి వ్యక్తి కేంద్రిత వ్యవస్థల్లో, అధికార బదిలీ ఎప్పుడూ ప్రశాంతంగా జరగదు. సోవియట్ యూనియన్ పతనం తర్వాత జరిగిన గందరగోళం, లేదా మధ్య ఆసియా దేశాల్లో నియంతల మరణం తర్వాత చెలరేగిన అధికార పోరాటాలు చరిత్రలో అనేక ఉదాహరణలుగా నిలుస్తాయి. రక్షణ, ఇంధన రంగాల్లో మాస్కోతో లోతైన సంబంధాలున్న భారత్, దీన్ని ఇతరుల సమస్యగా కొట్టిపారేయలేదు. వ్యక్తి కేంద్రిత వ్యవస్థలు, అధికార మార్పిడి సమయంలోనే అత్యంత బలహీనంగా మారతాయి. అందుకే, న్యూఢిల్లీ నేటి మాస్కో సంస్థలతో వ్యవహరిస్తూనే, అగ్రస్థానంలో ఉన్న వ్యక్తి తప్పుకునే రోజు కోసం కూడా సిద్ధమవ్వాలి. దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యం, కేవలం ఒక్క నాయకుడి వ్యక్తిగత సంబంధాలపైనే ఆధారపడకూడదు. సంస్థాగత సంబంధాలను బలోపేతం చేసుకోవడం, భవిష్యత్తులో ఎలాంటి నాయకత్వ మార్పు వచ్చినా తట్టుకునేలా భారత విదేశాంగ విధానాన్ని సిద్ధం చేసుకోవడం ఇప్పుడు అత్యవసరమైన పని.

రష్యావంటి భౌగోళిక రాజకీయంగా కీలకమైన దేశంతో సంబంధాలు కేవలం ఒక్క వ్యక్తిపైనే ఆధారపడితే, ఆ వ్యక్తి తర్వాత ఏర్పడే అనిశ్చితి, భారత ప్రయోజనాలను కూడా దెబ్బతీసే ప్రమాదముంది. అందుకే దూరదృష్టితో కూడిన దౌత్యనీతే అవసరం. భవిష్యత్తులో అధికార మార్పిడి సమయంలో మాస్కో విధానాలు ఎలా మారవచ్చో ముందుగానే అంచనా వేసుకోవడం, ప్రత్యామ్నాయ వ్యూహాలను సిద్ధం చేసుకోవడం విజ్ఞత. ఒకవైపు వాణిజ్య, రక్షణ ఒప్పందాలను కొనసాగిస్తూనే, మరోవైపు రష్యాలో పెరుగుతున్న అంతర్గత ఒత్తిళ్లను నిశితంగా గమనించాల్సిన బాధ్యత భారత విదేశాంగ శాఖపై ఉంది. ఒక వ్యక్తి చుట్టూ కేంద్రీకృతమైన వ్యవస్థలు ఎప్పుడు కుప్పకూలుతాయో ఊహించడం కష్టమే అయినా, ఆ అనిశ్చితికి సిద్ధపడకపోవడం మరింత ప్రమాదకరం. నేటి స్నేహసంబంధాలను కాపాడుకుంటూనే, రేపటి అనిశ్చితికి తట్టుకునే బలమైన పునాదులు వేసుకోవడమే భారత్‌కు నిజమైన వివేకం.

---

### పనికొచ్చే పలుకు



## మార్పు మొత్తం ఆ అడుగుతోనే..!

లైఫ్‌లో కొన్ని మార్పులు చేయాలనుకుంటాం. కానీ మార్పు ఎక్కడినుంచి మొదలుపెట్టాలో తెలీక చాలాసార్లు ఆగిపోతాం. ఉదయం లేవగానే వాకింగ్ చేయాలి. జిమ్‌కు వెళ్లాలి. డైట్ పాటించాలి. రాత్రి త్వరగా నిద్రపోవాలి. ఫోన్ వాడకం తగ్గించాలి. నీళ్లు ఎక్కువ తాగాలి. ఇలా లిస్ట్ పెరుగుతూనే ఉంటుంది. చివరికి.. 'ఇవన్నీ ఒకేసారి ఎలా సాధ్యం?' అనుకుని ఏదీ మొదలుపెట్టం. నిజానికి మన లైఫ్‌స్టైల్‌ను మార్చుకోవడానికి ఒకేసారి అన్నింటినీ మార్చాల్సిన అవసరం లేదు. ఒక్క అలవాటును మార్చడం మొదలుపెడితే.. మిగతా అలవాట్లు దాని వెంట రావడం మొదలవుతుంది. ఉదాహరణకు వ్యాయామాన్నే తీసుకుందాం. రోజూ కొంతసేపు నడవడం మొదలుపెడితే.. మనలో సహజంగానే ఒక ఆలోచన వస్తుంది. 'ఇంత కష్టపడి వ్యాయామం చేస్తున్నాను కదా.. మరి ఏది పడితే అది ఎందుకు తినాలి?' అని. అక్కడి నుంచే ఆహారంపై శ్రద్ధ మొదలవుతుంది. అలాగే ఆహార నియమాలను పాటించడం మొదలుపెడితే.. శరీరంలో తేలిక, చురుకుదనం కనిపిస్తుంది. అప్పుడు వ్యాయామం చేయాలనే ఆసక్తి పెరుగుతుంది. ఇదే అసలు విషయం. వ్యాయామం, ఆహారం రెండూ వేర్వేరు అలవాట్లు కావు.. ఒకదానిని మరొకటి నడిపించే రెండు చక్రాలు.

అయితే మనం చేసే పొరపాటు ఏమిటంటే.. రెండింటినీ ఒకేసారి పర్ఫెక్ట్‌గా చేయాలని ప్రయత్నించడం. సోమవారం నుంచి డైట్.. ఉదయం జిమ్.. సాయంత్రం వాకింగ్.. షుగర్ పూర్తిగా బంద్.. ఫాస్ట్‌ఫుడ్ నో.. రాత్రి 10కే నిద్ర.. అంటూ భారీ టార్గెట్ పెట్టుకుంటాం. నాలుగు రోజులు ఉత్సాహంగా చేస్తాం. ఐదో రోజు ఏదోకటి మిస్సవుతుంది. ఆ ఒక్క తప్పిదం తర్వాత 'మన వల్ల కాదు' అనే ఫీలింగ్ వచ్చేస్తుంది. నిజానికి –లైఫ్‌స్టైల్ చేంజ్‌కు పర్ఫెక్షన్ అవసరం లేదు.. కంటిన్యుటీ అవసరం. అందుకే ఒకేసారి మొత్తం జీవితాన్ని మార్చాలని ప్రయత్నించకుండా.. ఒక్క చిన్న నిర్ణయంతో మొదలుపెట్టండి. రోజుకు 20 నిమిషాలు నడవండి. లేదా రాత్రి భోజనం తర్వాత స్వీట్స్ వద్దనుకోండి. లేదా రోజుకు ఒక అదనపు గ్లాస్ నీళ్లు తాగండి. మొదటి అడుగు ఎంత చిన్నదైనా పర్వాలేదు. అది మనకు 'నేను మార్చుకోగలను' అనే నమ్మకాన్నిస్తుంది.

ఇది ముఖ్యంగా జెన్ జీకి చెప్పాల్సిన విషయం. మన చుట్టూ ఉన్న ప్రపంచం 'ఇన్‌స్టంట్'గా మారిపోయింది. ఒక క్లిక్‌తో ఫుడ్ ఆర్డర్.. ఒక టచ్‌తో ఎంటర్‌టైన్‌మెంట్.. కొన్ని సెకన్లలో రిజల్ట్ కావాలి. కానీ మన శరీరం, మనసు మాత్రం అలా పనిచేయవు. ఆరోగ్యకరమైన జీవితం ఒక యాప్ కాదు.. డౌన్‌లోడ్ చేసుకుని వెంటనే ఇన్‌స్టాల్ చేసుకునేది కాదు. అది రోజూ చేసే చిన్న చిన్న నిర్ణయాలతో నిర్మించుకునే లైఫ్‌స్టైల్.

ఒక మంచి అలవాటు మొదలైతే.. అది మన రోజును మార్చుతుంది. రోజు మారితే.. మన రొటీన్ మారుతుంది. రొటీన్ మారితే.. మన ఆలోచనా విధానం మారుతుంది. చివరికి మనం కోరుకున్న జీవనశైలి నెమ్మదిగా మన సహజ జీవనశైలిగా మారిపోతుంది. అందుకే 'ముందు అన్నీ సెట్ చేసుకుని మొదలుపెడతా' అని ఎదురుచూడకండి. మొదలుపెట్టిన తర్వాతే చాలా విషయాలు సెట్టవుతాయి. వ్యాయామంతో మొదలుపెట్టండి.. ఆహారం దారిలోకి వస్తుంది. ఆహారంతో మొదలుపెట్టండి.. వ్యాయామంపై ఆసక్తి పెరుగుతుంది. ఏదైనా ఒకటి ఎంచుకోండి. కానీ మొదటి అడుగు మాత్రం ఈరోజే వేయండి.

జీవితాన్ని మార్చేది పెద్ద నిర్ణయం కాదు.. రోజూ తీసుకునే చిన్న నిర్ణయమే. ఒక్క అడుగు చాలు.. మిగతా దారి దానంతట అదే కనిపిస్తుంది.

---

# పెళ్లి ఒప్పందంలో విడాకుల క్లాజు!



పెళ్లి కుదుర్చుకునేటప్పుడు విడాకుల గురించి ఎవరూ మాట్లాడరు. కానీ తెలివైన కుటుంబాలు మాత్రం ముందుగానే ఆ ఏర్పాట్లను స్పష్టం చేసుకుంటాయి. రేపేదైనా జరిగితే.. ఎవరికేం జరుగుతుందో తెలిస్తేనే, పెళ్లి బంధం మరింత భద్రంగా ఉంటుంది. భారత్ ఇప్పుడు ప్రపంచ దేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య, పెట్టుబడుల ఒప్పందాల విషయంలోనూ సరిగ్గా ఇదే జరుగుతోంది. యూఏఈ (2024), ఇజ్రాయెల్ (2025), ఉజ్బెకిస్తాన్ (2024)లతో ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందాలు (బీఐటీలు), న్యూజిలాండ్ (2026 ఏప్రిల్), బ్రిటన్ (2025 జులై), యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య సంఘం (2024 మార్చి), ఒమన్ (2025 డిసెంబర్)లతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) కుదుర్చుకుంటూ, భారత్ తన దీర్ఘకాలిక చర్చల ఫలాలను అందుకుంటోంది. ఈ ఒప్పందాల గురించి జరిగే చర్చ ఎక్కువగా వాటి ఆర్థిక ప్రయోజనాలపైనే కేంద్రీకృతమవుతోంది. మార్కెట్ అందుబాటు, పెట్టుబడిదారు–రాజ్య వివాద పరిష్కార విధానం (ఐఎస్‌డీఎస్) ఉందా లేదా అనే అంశాలపైనే ఎక్కువ చర్చ జరుగుతుంది. కానీ తరచూ విస్మరించబడే కీలకమైన కోణం ఉంది, ఈ ఒప్పందాలు భారత్‌లోని వాణిజ్య మధ్యవర్తిత్వ వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది. ఇది కేవలం న్యాయవాదులకు మాత్రమే సంబంధించిన సాంకేతిక అంశంగా కొట్టిపారేయకూడదు, ఎందుకంటే విదేశీ పెట్టుబడిదారుడు తన డబ్బును ఏ దేశంలో పెట్టాలో నిర్ణయించుకునేటప్పుడు, "సంబంధం విఫలమైతే ఏమవుతుంది?" అన్న ప్రశ్నకు నమ్మదగిన సమాధానం ఇవ్వగల దేశానికే మార్కులు పడతాయి.

భారత్‌వద్ద ఇప్పటికే ప్రాథమిక చట్టపరమైన మౌలిక సదుపాయం ఉంది. 1996 నాటి మధ్యవర్తిత్వ, రాజీ చట్టం దేశీయ మధ్యవర్తిత్వాన్ని, అంతర్జాతీయ వాణిజ్య మధ్యవర్తిత్వాన్ని, విదేశీ మధ్యవర్తిత్వ తీర్పుల అమలును కవర్ చేస్తుంది. ఇప్పుడు అసలైన ప్రశ్న ఏమిటంటే, భారత ఒప్పందాల విధానం ఈ మౌలిక సదుపాయాన్ని ఎలా మరింత బలోపేతం చేయగలదన్నదే. దీనికి సమాధానాలు వేర్వేరుగా ఉన్నాయి. మొదటిది –ఇటీవలి భారత ఎఫ్‌టీఏలు సాధారణంగా పెట్టుబడిదారు–రాజ్య వివాద పరిష్కార విధానాన్ని విస్మరిస్తున్నాయి. అయితే, భారత్‌లో వచ్చే పెట్టుబడుల్లో గణనీయమైన భాగం విదేశీ పెట్టుబడిదారులు, భారత ప్రభుత్వ సంస్థల మధ్య కుదిరే ఒప్పందాల ద్వారానే వస్తుంది కాబట్టి, భవిష్యత్తులో కుదిరే ఎఫ్‌టీఏలు ఈ విధానం వెనుక ఉన్న హేతుబద్ధతను మరింత స్పష్టంగా వివరించాల్సి ఉంటుంది. ఉదాహరణకు, యూరోపియన్ యూనియన్–ఆస్ట్రేలియా ఎఫ్‌టీఏ చర్చల సమయంలో, "ఇరు దేశాల న్యాయ వ్యవస్థలపై ఉన్న నమ్మకాన్ని బట్టి చూస్తే, పెట్టుబడుల రక్షణను ఈ ఒప్పందంలో చేర్చాల్సిన అవసరం లేదు" అని రెండు పక్షాలూ స్పష్టం చేసుకున్నాయి. ఇదే తరహాలో, భారత్‌లో అందుబాటులో ఉన్న వాణిజ్య మధ్యవర్తిత్వ పరిష్కారాల కారణంగానే ఐఎస్‌డీఎస్ లేకపోవడం సమంజసమని స్పష్టం చేసే నిబంధనలను లేదా ప్రవేశిక (ప్రియాంబుల్) పాఠాన్ని భారత్ తన భవిష్యత్ ఎఫ్‌టీఏల్లో చేర్చుకోవాలి. మధ్యవర్తిత్వ చట్టపరమైన చట్రాన్ని బలోపేతం చేసేందుకు ఇటీవలి శాసన సంస్కరణలతోపాటు, భారత న్యాయస్థానాల మధ్యవర్తిత్వ అనుకూల వైఖరి కూడా తోడైతే, రాజ్యం యొక్క ఐఎస్‌డీఎస్‌పై ఉన్న సందేహాలకు, విదేశీ పెట్టుబడిదారులు భారత న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు నడపకూడదన్న కోరికకు మధ్య ఒక మధ్యేమార్గాన్ని అందించగలదు.

రెండో అంశం –ఐఎస్‌డీఎస్ కలిగిన భారత బీఐటీలు, ఒప్పందం ఆధారిత మధ్యవర్తిత్వానికి, కాంట్రాక్టు ఆధారిత వాణిజ్య మధ్యవర్తిత్వానికి మధ్య స్పష్టమైన విభజన రేఖను గీస్తున్నాయి. ఉదాహరణకు, భారత్–ఉజ్బెకిస్తాన్ బీఐటీ, రాజ్యానికి, విదేశీ పెట్టుబడిదారుడికి మధ్య కుదిరిన ఒప్పందం ఉల్లంఘన నుంచి మాత్రమే పుట్టుకొచ్చిన వివాదాలను ఐఎస్‌డీఎస్ పరిధి నుంచి మినహాయిస్తుంది. ఇలాంటి ఒప్పందాలు, ఐఎస్‌డీఎస్‌ను ఆశ్రయించే ముందు దేశీయ పరిష్కారాలను పూర్తిగా వినియోగించుకోవాలన్న షరతునూ విధిస్తున్నాయి. నిర్దిష్ట కాలవ్యవధి పాటు తమ ఫిర్యాదులను హోస్ట్ దేశ న్యాయస్థానాలకు లేదా పరిపాలనా సంస్థలకు సమర్పించాలని విదేశీ పెట్టుబడిదారులను ఇవి కోరుతున్నాయి. అయితే ఈ నిబంధనల పదజాలం, భారత్‌లో ఉన్న వాణిజ్య మధ్యవర్తిత్వ ట్రిబ్యునళ్లను మినహాయించేలా కనిపిస్తోంది. దీనికి తగిన విధానపరమైన కారణం ఏదీ కనిపించదు. కాబట్టి, దేశీయ పరిష్కారాలను పూర్తిగా వినియోగించుకోవాలన్న షరతును, భారత్‌లోని వాణిజ్య మధ్యవర్తిత్వానికి తమ వివాద సారాంశాన్ని సమర్పించడం ద్వారా కూడా విదేశీ పెట్టుబడిదారులు నెరవేర్చుకోవచ్చని భవిష్యత్తు బీఐటీలు స్పష్టం చేయాలి. చివరిగా, ఇటీవలి భారత బీఐటీలు, ఐఎస్‌డీఎస్‌లో మూడో పక్షం నిధులను భారత ప్రభుత్వం ప్రోత్సహించదన్న విషయాన్ని సూచిస్తున్నాయి. ఐఎస్‌డీఎస్ క్లెయిములు సార్వభౌమ నిర్ణయాలను ప్రభావితం చేసి, రాజ్యాల నియంత్రణా విధాన నిర్ణయాలపై ఒక అణచివేత ప్రభావాన్ని కలిగించగలవు కాబట్టి, ఈ వైఖరి అర్థం చేసుకోదగినదే. కానీ ఈ పరిగణనలు భారత్‌లోని వాణిజ్య మధ్యవర్తిత్వానికి వర్తించవు. కాబట్టి, ఐఎస్‌డీఎస్‌లో మూడో పక్షం నిధులపై నిషేధం, భారత్‌లోని వాణిజ్య మధ్యవర్తిత్వంలో అలాంటి నిధులు అనుమతించరానివని సూచించదని భారత్ తన భవిష్యత్ బీఐటీలు, ఎఫ్‌టీఏలలో స్పష్టం చేయాలి. ఇది, అంతర్జాతీయ ఉత్తమ విధానాలకు అనుగుణంగా, దేశీయ వాణిజ్య మధ్యవర్తిత్వ వ్యవస్థకు సమగ్రమైన, పొందికైన విధానాన్ని అభివృద్ధి చేసేందుకు నియంత్రణా సంస్థలకు వీలు కల్పిస్తుంది.

చివరికి, తమ మూలధనాన్ని ఎక్కడ పెట్టుబడి పెట్టాలో నిర్ణయించుకునే పెట్టుబడిదారులు, కేవలం పన్ను రేట్లను, మార్కెట్ అందుబాటును మాత్రమే బేరీజు వేసుకోరు, సంబంధం విఫలమైతే ఏమవుతుందో కూడా ప్రశ్నిస్తారు. ఈ ప్రశ్నకు నమ్మదగిన సమాధానం ఇవ్వగల దేశానికి గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభిస్తుంది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్‌లలో డిజిటల్ మౌలిక సదుపాయాలు, కృత్రిమ మేధ ఆధారిత కేస్ మేనేజ్‌మెంట్‌తో జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ప్రణాళిక, 2030 నాటికి ఆసియాలో ఆకర్షణీయమైన మధ్యవర్తిత్వ కేంద్రంగా భారత్‌ను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇప్పుడు అవకాశం ఏమిటంటే, ఆ ఒప్పంద విధానాన్ని, భారత్‌లో వాణిజ్య మధ్యవర్తిత్వాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో అనుసంధానించడమే. లక్ష్యం సూటిగా ఉండాలి, వివాదాలను నివారించేందుకు ప్రయత్నించే ఒప్పందాలు, అలాంటి వివాదాలను సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించే మధ్యవర్తిత్వ ప్రక్రియలు, మధ్యవర్తిత్వ తీర్పులను ఊహించదగిన రీతిలో అమలు చేసే న్యాయస్థానాలు.. ఈ మూడూ ఒకదానితో ఒకటి పెనవేసుకుని పనిచేయాలి. అయితే, సూక్ష్మమైన సర్దుబాట్ల ద్వారా, దేశ వాణిజ్య, పెట్టుబడుల సంబంధాలకు మద్దతిచ్చే మౌలిక సదుపాయంలో వాణిజ్య మధ్యవర్తిత్వాన్ని ఒక అంతర్భాగంగా భారత్ మార్చగలదు. ఈ సమతుల్యతను భారత్ సరిగ్గా సాధించగలిగితే, పెరుగుతున్న దాని ఒప్పందాల నెట్‌వర్క్ కేవలం మార్కెట్లను తెరవడంకంటే మించిన పనిని చేయగలదు. అంతర్జాతీయ వ్యాపారాలు నమ్మకంగా కట్టుబడగల, తమ నిబద్ధతలు విఫలమైనా వివాదాలు విశ్వసనీయంగా, సమర్థవంతంగా పరిష్కారమవుతాయన్న భరోసా ఇచ్చే ఒక న్యాయపరిధిగా భారత్‌నే నిలబెట్టగలదు. ■

---



కేవలం నిమిషాల్లో తీసుకోగలిగే ఒక చిన్న నిర్ణయం కోసం కొన్నిసార్లు ఆలోచిస్తూనే గంటల కొద్దీ సమయాన్ని వృథా చేస్తుంటాం. అతిగా ఆలోచించడం చాలా సాధారణమైన, సులువైన విషయాలను కూడా ఎంతో సంక్లిష్టంగా మార్చేస్తుంది. భయం, సందేహాల వల్ల సమయం వృథా చేయడం కంటే.. వెంటనే ప్రశాంతంగా ఒక నిర్ణయం తీసుకొని ముందడుగు వేయడమే మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. ఆలోచన అవసరమే.. కానీ అతిగా ఆలోచించడం మాత్రం అవకాశాలను చంపేస్తుంది. ఆలోచనకు హద్దు పెడితేనే.. జీవితానికి దారి కనిపిస్తుంది.

-మహాదేవ


---

### వింతల్లో వింతలు

## రాయి అనుకున్నాడు.. దంతం తేలింది!



కాలువలో ఏదో వింత రాయి కనిపించింది. శాస్త్రవేత్త కాస్త ఆసక్తిగా దగ్గరకు వెళ్లి చూస్తే.. అది రాయి కాదు, వేల ఏళ్ల నాటి మాస్టోడాన్ దంతం! కాలిఫోర్నియాలోని ఓ క్రీక్‌లో సర్వే చేస్తున్న బ్రిజిడ్ లించ్‌కు ఈ అరుదైన ఫాసిల్ దొరికింది. తొలుత విచిత్రంగా ఉన్న రాయిలా కనిపించిన ఈ మోలార్.. ఏకంగా 50 వేలనుంచి లక్ష సంవత్సరాల నాటిదై ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. పైగా ఇప్పటికీ అద్భుతమైన స్థితిలో ఉందట. అసలు ట్విస్ట్ ఏంటంటే.. ఆ దంతం ఊడిన పురాతన మాస్టోడాన్ మిగతా ఎముకలు కూడా అక్కడే పాతిపడి ఉండొచ్చట!



## మహేష్ బాబు 'వారణాసి' షూటింగ్ పూర్తి..
## ఇక చివరి దశ పనులు జరుపుకుంటున్న రాజమౌళి చిత్రం!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ చిత్రం 'వారణాసి'. గ్లోబల్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. రాజమౌళి గత చిత్రాలకు భిన్నంగా మరింత విస్తృతమైన ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా 'వారణాసి' నిలుస్తోంది. ఈ సినిమా ద్వారా మహేష్ బాబు తొలిసారి రాజమౌళితో కలిసి పనిచేస్తుండటంతో అభిమానుల్లోనే కాకుండా సినీ వర్గాల్లోనూ ఈ చిత్రంపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథ, పాత్రలు, చిత్రీకరణ, నిర్మాణ విలువలను రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే పలు సందర్భాల్లో వెల్లడించింది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. 'వారణాసి'లో మహేష్ బాబు చేయాల్సిన షూటింగ్ భాగం పూర్తయినట్లు తెలుస్తోంది. దీంతో ఇక మహేష్ బాబు తన తదుపరి పనులపై దృష్టి పెట్టేందుకు సిద్ధమవుతున్నారనే చర్చ మొదలైంది. అయితే చిత్ర బృందం నుంచి ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రాజమౌళి సినిమా అంటే ప్రతి సన్నివేశాన్ని అత్యంత జాగ్రత్తగా తెరకెక్కించడం, అవసరమైన స్థాయిలో భారీ సెట్స్, విజువల్ ఎఫెక్ట్స్, యాక్షన్ సన్నివేశాలు రూపొందించడం సహజం. అందుకే 'వారణాసి' షూటింగ్ విషయంలోనూ భారీ షెడ్యూల్స్ కొనసాగుతున్నాయి. మహేష్ బాబు తన భాగాన్ని పూర్తి చేసుకున్నా.. మిగిలిన నటీనటులతో కీలక సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న చిత్రీకరణ ప్రకారం 'వారణాసి' ప్రధాన షూటింగ్ అక్టోబర్ మొదటి వారంలో పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే భారీ స్థాయి నిర్మాణం కావడంతో షూటింగ్ పూర్తయిన తర్వాత కూడా పోస్ట్ ప్రొడక్షన్, విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక పనులకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సినిమా కథ, నేపథ్యం, పాత్రల వివరాలను చిత్ర బృందం పూర్తిగా రహస్యంగా ఉంచుతోంది. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు, టైటిల్‌కు సంబంధించిన సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ముఖ్యంగా మహేష్ బాబు పాత్ర ఎలా ఉండబోతోంది? ప్రియాంక చోప్రా పాత్ర ఏ స్థాయిలో ఉంటుంది? పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతోంది? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.

## ప్యారడైజ్'..
## నిజమైన ప్రేక్షకులకు
## ఎలాంటి ఇబ్బంది లేదన్న నాని



తన తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలపై వచ్చిన కోర్టు ఉత్తర్వుల విషయంలో నేచురల్ స్టార్ నాని పూర్తి స్పష్టత ఇచ్చారు. బెంగళూరు కోర్టు ఇచ్చిన ఇంజంక్షన్ ఆర్డర్ కేవలం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో సృష్టించిన ఫేక్ పోస్టులు, బాట్లకు మాత్రమే వర్తిస్తుందని, నిజమైన ప్రేక్షకుల అభిప్రాయాలకు కాదని తేల్చి చెప్పారు. సినిమా చూసి తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకునే హక్కు ప్రేక్షకులకు ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' సినిమా టీజర్ విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో కొందరు కావాలనే ఏఐ టెక్నాలజీ ఉపయోగించి నకిలీ, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు పోస్ట్ చేస్తున్నారని నిర్మాతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో, నిర్మాత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పీ బెంగళూరు సివిల్ అండ్ సెషన్స్ కోర్టును ఆశ్రయించగా, సెప్టెంబర్ 19న న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై ముంబైలో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నాని మాట్లాడుతూ... కొంతమంది డబ్బులు ఇచ్చి బాట్లతో, ఏఐ టెక్నాలజీతో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పోరాటం అలాంటి వారిపైనే తప్ప, నిజమైన సినీ ప్రియులపై కాదని ఆయన వివరించారు. సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు తమ విమర్శలను, అభిప్రాయాలను ఎలాంటి భయం లేకుండా చెప్పవచ్చని భరోసా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రేపు (సెప్టెంబర్ 24) 'ది ప్యారడైజ్' విడుదల కానుంది. ఇప్పటికే సెప్టెంబర్ 23 రాత్రి పలు నగరాల్లో ప్రత్యేక ప్రీమియర్ షోలు ప్రారంభమయ్యాయి. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



## మనం పార్టీ ఎప్పుడు ప్రారంభిస్తున్నాం?
## ఎయిర్‌పోర్ట్‌లో ధనుశ్‌కు ఊహించని ప్రశ్న,
## నవ్వుతూ దాటేసిన హీరో!

కోలీవుడ్ టాలెంటెడ్ హీరో ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సంచలన చిత్రం 'రాయన్' కు ఉత్తమ తమిళ చిత్రంగా జాతీయ అవార్డు దక్కిన విషయం తెలిసిందే. ఈ వేడుకల అనంతరం చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పయణమవుతున్న సమయంలో మీడియా ప్రతినిధులు ఆయనను చుట్టుముట్టారు. ఈ సందర్భంగా అక్కడున్న ఒక మీడియా రిపోర్టర్ సరదాగా ధనుష్‌ను ఉద్దేశించి, (మనం రాజకీయ పార్టీ ఎప్పుడు ప్రారంభిస్తున్నాం?) అని ప్రశ్నించారు. సీఎం విజయ్ తర్వాత ధనుష్ కూడా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న వార్తల సందర్భంగా ఈ ప్రశ్నను రిపోర్టర్ అడిగారు. అయితే ఈ ఊహించని ప్రశ్నకు ధనుష్ ఎలాంటి సీరియస్ వ్యాఖ్యానాలు చేయకుండా, కేవలం చిరునవ్వు నవ్వుకుంటూ అక్కడి నుంచి సైలెంట్‌గా వెళ్లిపోయాడు ధనుష్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## అదరగొట్టేసిన
## రష్మిక మందన్నా..
## టాక్ ఆఫ్ ది టౌన్‌గా
## మైసా టీజర్ వ్యూస్

కన్నడ భామ రష్మిక మందన్నా తొలిసారి యాక్షన్ అవతార్‌లో కనిపించబోతున్న ప్రాజెక్ట్ మైసా పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుందని తెలిసిందే. ఇక రెండు రోజుల క్రితం లాంచ్ చేసిన టీజర్ రష్మిక మందన్నాలోని మరో యాంగిల్‌ను చూడబోతున్నట్టు చెప్పేస్తుంది. డీగ్లామరైజ్‌డ్‌గా యాక్షన్ అవతార్‌లో గూస్‌బంప్స్ తెప్పించే యాక్టింగ్‌తో అదరగొట్టేస్తుంది. మైసా టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్ లాంచ్ చేసిన కొన్ని గంటల్లోనే 25 మిలియన్లకుపైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. రష్మిక మందన్నా ఊహించని లుక్‌లో అదరగొట్టేస్తూ.. విజయశాంతిని గుర్తుకు తెస్తోందంటూ కామెంట్లు పెడుతున్నారు మూవీ లవర్స్. ఈ మూవీలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని టీజర్‌తో తెలిసిపోతుంది. మైసా సినిమాతో ఘుఘఅఅంతీఖ ౹బశ్రీశ్రీవ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెబ్యూ డైరెక్టర్ ఎంట్రీతోనే బాక్సాఫీస్‌ను షేక్ చేయడం పక్కా అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.



## రూ. 100 కోట్ల వసూళ్లు..
## 'మండాడి' టీమ్‌పై కమల్ హాసన్ ప్రశంసలు!



ప్రముఖ నటుడు సూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'మండాడి' ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల వసూళ్లను రాబట్టి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, లెజెండరీ నటుడు కమల్ హాసన్ ఈ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. మత్స్యకారుల జీవితాలు మరియు సంప్రదాయ పడవ రేసుల (పాయ్ మార పడగు) నేపథ్యంలో మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సూరితో పాటు సుహాస్ కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్ 10న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ. 109.25 కోట్ల ప్రపంచవ్యాప్త వసూళ్లను సాధించింది. అయితే తాజాగా ఈ సినిమాను చూసిన కమల్ హాసన్ చిత్రబృందానికి కలుసుకుని సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఇక కమల్ హాసన్‌ను కలవడం తన జీవితంలో మరువలేని క్షణమని హీరో సూరి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. "డాక్టర్ కమల్ హాసన్ సర్, మీ నిస్వార్థమైన ప్రేమ, శక్తివంతమైన మాటలు, దీవెనలు మా మండాడి ప్రయాణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి" అంటూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దర్శకుడు మతిమారన్ పుగళేంది కూడా స్పందిస్తూ, సినిమా రంగంలో సీనియర్ విద్యార్థి, నిరంతరం స్ఫూర్తినిచ్చే కమల్ హాసన్‌ను కలవడం సంతోషంగా ఉందని, తమ చిత్రాన్ని అభినందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రంలో ప్రతినాయక పాత్రలో నటించిన టాలీవుడ్ నటుడు సుహాస్ మాట్లాడుతూ, కొన్ని క్షణాలు మనల్ని నిశ్చేష్టులను చేస్తాయి. నట దిగ్గజం కమల్ హాసన్ సర్ పక్కన నిలబడటం నా కల సాకారమైన క్షణం అంటూ తన ఆనందాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com